మహబూబ్‌నగర్ వార్త
నాగర్‌కర్నూల్ / వనపర్తి / జోగులాంబ గద్వాల / నారాయణపేట

కుమ్మెర నుంచే కేసీఆర్ పతనం ఆరంభమైంది

- మృతి చెందిన రైతు కుటుంబానికి రూ.50లక్షల ఎక్స్‌గ్రేషియా చెల్లించాలి : బీజేపీ జాతీయ ఉపాధ్యక్షురాలు డీకే.అరుణ

నాగర్‌కర్నూల్ ప్రతినిధి, సెప్టెంబర్ 14 ప్రభాతవార్త: కుమ్మెర నుంచే కేసీఆర్ పతనం ఆరంభమైందని, ప్రాజెక్టుల పేరుతో రైతుల నుంచి భూములు తీసుకొని వారికి నష్ట పరిహారం చెల్లించకుండా వారి చావులకు ప్రభుత్వం కారణమవుతోందని బీజేపీ జాతీయ ఉపాధ్యక్షురాలు డీకే. అరుణ ఆరోపించారు. పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టు నిర్వాసిత రైతు ఆత్మహత్యకు కారకులు నేటి బీఆర్ఎస్ పాలకులేనని, ముమ్మాటికి ముఖ్యమంత్రి కేసీఆర్ చేసిన హత్యనేనన్నారు. గురువారం నాగర్‌కర్నూల్ జిల్లా కుమ్మెర గ్రామంలో పాలమూరు ప్రాజెక్టు పరిధిలో భూములు కోల్పోయి సరైన పరిహారం అందలేదని, ఆత్మహత్యకు పాల్పడిన రైతు అనంత అల్లోజి మృతదేహానికి నివాళులర్పించారు. ఈ సందర్భంగా డీకే.అరుణ మాట్లాడుతూ ఈ ప్రాంతం బాగుపడుతుందని గొప్పగా ప్రచారం చేసిన ఈ ప్రభుత్వానికి రైతులు భూములు అప్పగిస్తే వారిని గడ్డి పూస లెక్క భావించి సరైన పరిహారం ఇవ్వకుండా వారి బతుకులను ఈ రాష్ట్ర ప్రభుత్వం చిత్త చేస్తోందని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. పాలమూరు ప్రాజెక్టు నిర్మాణం ఈ ప్రజల కోసం జరపడం లేదని, జూరాల పాకాల అనే ప్రాజెక్టును డిజైన్లు పేర్లు మార్చి కాంట్రాక్టర్ల జేబులు నింపేందుకు కొల్లాపూర్ నియోజకవర్గం నార్లాపూర్ వద్ద శ్రీశైలం బ్యాక్ వాటర్‌ను ఎత్తిపోస్తున్నారని మండిపడ్డారు. తక్కువ ఖర్చుతోనే

రైతు మృతదేహం వద్ద నివాళులర్పిస్తున్న డీకే అరుణ

ఎక్కువ కృష్ణ నీటిని వాడుకునేలా నాడు కాంగ్రెస్ ప్రభుత్వం జూరాల వద్ద తాను మంత్రిగా ఉన్నప్పుడే కొబ్బరికాయ కొట్టినట్లు గుర్తు చేశారు. కానీ స్వరాష్ట్రం సాధించుకున్న తర్వాత ప్రజల సెంటిమెంటుతో కాంట్రాక్టర్లకు మేలు చేసేలా పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టు పేరుతో వేల కోట్లను దోచుకుంటున్నారని, చివరికి పదేళ్ల కాలంలో ఒకే మోటార్‌ను ప్రారంభిస్తూ అంతా నిర్మించినట్లు గొప్పలు చెప్పుకోవడం సిగ్గుచేటు అన్నారు. పాలమూరు ప్రాజెక్టు కోసం భూములు ఇచ్చిన నిర్వాసితులు ఆత్మహత్యలకు పాల్పడటంలో మొదటి ముద్దాయి ముఖ్యమంత్రినని ఆమె గుర్తు చేశారు. అల్లోజి కుటుంబానికి న్యాయం జరిగే వరకు బీజేపీ పార్టీ అండగా ఉంటుందని, హైకోర్టుకు తప్పుడు పత్రాలు సమర్పించిన అధికారులు, ఎమ్మెల్యే మర్రి జనార్ధన్‌రెడ్డి పూర్తి బాధ్యత వహించి మృతుడి కుటుంబానికి న్యాయం చేయాలన్నారు. అనంతరం జాతీయ బీసీ కమిషన్ మాజీ సభ్యులు తల్లోజు ఆచారి మాట్లాడుతూ నిర్వాసిత రైతు కుటుంబానికి రూ.50లక్షల ఎక్స్‌గ్రేషియా ఇస్తేనే అంత్యక్రియలు జరుగుతాయని, లేదంటే ముఖ్యమంత్రి కేసీఆర్ పర్యటనను అడ్డుకుంటామని హెచ్చరించారు. ముఖ్యమంత్రి కేసీఆర్ పతనం కుమ్మెర గ్రామం నుంచే మొదలైందన్నారు. ఈ ప్రాంత ప్రజాప్రతినిధుల వల్లే ముదిరాజ్ బిడ్డ అనే కక్షతోనే తాను పొర్లుదండాలు పెట్టిన కనికరించలేదని, ప్రాజెక్టు మేనేజర్ తనను హెచ్చరించాడని చెప్పిన పట్టించుకోలేదన్నారు. ప్రాజెక్టు నిర్మాణం కోసం తన 5 ఎకరాల భూమి అవసరం ఉంటే మిగతా 14 ఎకరాలు ఎవరి కోసం లాక్కున్నారో చెప్పాలని డిమాండ్ చేశారు. మృతి చెందిన రైతుకుటుంబాన్ని ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలన్నారు. కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షులు ఎల్లేని సుధాకర్‌రావు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కొండ మణెమ్మ, దిలీప్‌చారి, పార్లమెంట్ కన్వీనర్ బుసిరెడ్డి,సుధాకర్‌రెడ్డి,ప్రధాన కార్యదర్శి రాజవర్ధన్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

సరైన ఆధారాలతోనే ఓటర్ జాబితాలో మార్పులు చేర్పులు చేయాలి

- **రాజకీయ పార్టీల ప్రజా ప్రతినిధులు సరైన సమాచారాన్ని ఇచ్చి సహకరించాలి**
- **చనిపోయిన ఓటర్లు.. తుది ఎలక్టరల్ రోల్ జాబితాలో ఒక్కరూ కనిపించవద్దు**
- **ఎలక్టరల్ రోల్ అబ్జర్వర్ భారతీ లక్పతీనాయక్**

నాగర్‌కర్నూల్ ప్రతినిధి, సెప్టెంబర్ 14 ప్రభాతవార్త: ఓటర్ జాబితాను 100 శాతం పారదర్శకంగా సిద్ధం చేయాలని జిల్లా ఎలక్టోరల్ రోల్ అబ్జర్వర్ భారతీ లక్పతీనాయక్ అన్నారు. గురువారం సాయంత్రం ఆమె నాగర్‌కర్నూల్ జిల్లాలో పర్యటించారు. నాగర్‌కర్నూల్ సమీకృత కార్యాలయ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ పి.ఉదయ్‌కుమార్‌తో కలిసి ఆమె తహసీల్దార్లు, రాజకీయ పార్టీల ప్రతినిధులు, అధికారులతో ఓటర్ నమోదు ప్రక్రియపై సమీక్షించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఓటర నమోదు నిరంతర ప్రక్రియ అని, ప్రజాస్వామ్య వ్యవస్థలో ప్రజా ప్రతినిధులను ఎన్నుకోవడంలో కీలక పాత్ర పోషించేది ఓటు హక్కు మాత్రమే అన్నారు. 18 ఏండ్లు నిండిన ప్రతి ఒక్కరు ఓటరుగా నమోదు చేసుకునేలా అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. 2023 ఓటరు జాబితాను సిద్ధం చేయడానికి ఓటరు నమోదు, మార్పులు, చేర్పులకు ఎన్నికల సంఘం సూచించిన షెడ్యూల్ ప్రకారం అన్ని పక్కాగా నిర్వహించాలన్నారు. రాజకీయ పార్టీల ప్రతినిధులు, బూత్ లెవల్ ఏజెంట్లను నియమించి ఓటరు నమోదు 100 శాతం సక్రమంగా నిర్వహించేలా భాగస్వాములు కావాలని సూచించారు. ఎలాంటి విమర్శలకు తావు లేకుండా అక్టోబర్ మాసంలో తుది ఓటర్ జాబితాను విడుదల చేయాలన్నారు. ఒకేసారి ఇచ్చే బల్క్ ఆప్లికేషన్లను ఎట్టి పరిస్థితుల్లో అనుమతించకూడదని, డుప్లికేట్ ఓటర్లను తొలగించాలని సూచించారు. ఓటర్ జాబితాలోని ఏదైన పేరు తొలగింపుకు అవసరమైన రుజువు పత్రాలు తప్పనిసరిగా ఉండాలని రిటర్నింగ్ అధికారి, సహాయ రిటర్నింగ్ అధికారులు క్షుణ్ణంగా పరిశీలించి నిర్ణయం తీసుకోవాలని ఆమె అన్నారు. స్థానిక రాజకీయ పార్టీల ప్రజా ప్రతినిధులు ఓటరు జాబితాలో చేర్పు మార్పులపై సరైన సమాచారమిచ్చి అధికారులకు బీఎల్ఓలకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ఎన్నికల కమిషన్ తన ప్రక్రియను అంతా పారదర్శకంగా ఉంచుతుందని, జాగ్రత్తగా చర్యలు తీసుకోవాలన్నారు. కొత్త ఓటర్ల నమోదు ప్రక్రియా నెల 19వ తేదీ వరకు మాత్రమే సమయం ఉన్నందు. అర్హత కలిగిన వారు ఏ ఒక్కరు మిగిలి పోకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. గుర్తించిన లోపాలు అన్నింటిని సరిచేసుకోవడానికి రిటర్నింగ్ అధికారిని సద్వినియోగం చేసుకోవాలని, తప్పులు లేని ఓటర్ల జాబితా

సమావేశంలో మాట్లాడుతున్న ఎలక్టరల్ రోల్ అబ్జర్వర్ భారతీ లక్పతీనాయక్

సిద్ధం చేయాలన్నారు. స్పెషల్ సమ్మరి రీవిజన్ ప్రక్రియలో నాగర్‌కర్నూల్ జిల్లా కలెక్టర్ ఇప్పటి వరకే చాలా కృషి చేశారని, ఈ సమాధానం ద్వారా స్పష్టమవుతుందని జిల్లా కలెక్టర్‌ను, బీఎల్ఓలను అబ్జర్వర్ అభినందించారు. తెల్కపల్లి మండలంలో మృతి చెందిన ఓటర్లు ఉన్నారని, వారిని తొలగించాలని పార్టీ ప్రతినిధి పేర్కొన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ తేజస్‌నందలాల్ పవర్ మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరు ఓటరుగా నమోదు లక్ష్యంతో క్షేత్ర స్థాయి సిబ్బందితో పాటు రాజకీయ పార్టీ ప్రతినిధులతో ఎప్పటికప్పుడు సమావేశాలు ఏర్పాటు చేసుకొని అవసరమైన చర్యలు తీసుకుంటున్నామని జిల్లా కలెక్టర్ ఉదయ్‌కుమార్ రోల్ అబ్జర్వర్‌కు వివరించారు. ఓటర్ నమోదులు పెంచడానికి తప్పనిసరిగా ఓటు వేయాలని, లక్ష్యంతో జిల్లాలో పలు కార్యక్రమాలు చేపడుతున్నామని, ఇప్పటికే 5 కిలో మీటర్ల పరుగుతో పాటు కళాశాలల్లో 18 ఏళ్లు నిండిన యువతకు అవగాహన కల్పించడానికి తనతో పాటు జిల్లా అధికారలందరికి బాధ్యతలు అప్పగించామన్నారు. కార్యక్రమంలో ఆర్డీఓలు వెంకట్‌రెడ్డి, నాగరాజ్, గోపిరామ్, ఆయా మండలాల తహసీల్దార్లు, పలు పార్టీల నాయకులు బాలకృష్ణ, బాల నరసింహ, లక్ష్మిపతి, బీఎల్ఓలు, సూపరింటెండెంట్ జాకీర్ అలీ, రఘు తదితరులు ఉన్నారు.

చిన్న జిల్లాలతో పెరిగిన ఉద్యోగం,ఉపాధి

- **ఎక్సైజ్ పర్యాటక శాఖమంత్రి వి. శ్రీనివాస్‌గౌడ్**
- **మహబూబ్‌నగర్‌లో పంచాయతీరాజ్ ప్రాంతీయ కార్యాలయం ప్రారంభం**

కార్యాలయాన్ని ప్రారంభిస్తున్న మంత్రి శ్రీనివాస్‌గౌడ్

మహబూబ్‌నగర్ బ్యూరో, సెప్టెంబరు 14 ప్రభాతవార్త : పంచాయతీరాజ్‌శాఖ ద్వారా గ్రామాలకు రహదారులు పెరగడం, నేరుగా నిధులు రావడం, తదితర కారణాల వల్ల ఉద్యోగుల సంఖ్య పెరిగిందని, ద్వారా కొత్త కార్యాలయాలు ఏర్పాటు అవుతున్నాయని రాష్ట్ర ఎక్సైజ్‌శాఖ మంత్రి డా.వి. శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. గురువారం ఆయన మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని జిల్లా పరిషత్ కార్యాలయ ఆవరణలో నూతనంగా ఏర్పాటు చేసిన పంచాయతీరాజ్ పర్యవేక్షక ఇంజనీర్ నిఘా, నాణ్యత విభాగం ప్రాంతీయ కార్యాలయాన్ని ప్రారంభించారు. అంతేకాక జిల్లా పరిషత్ కార్యాలయంలో నూతనంగా ఏర్పాటు చేసిన పంచాయతీరాజ్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ సబ్ డివిజన్ కార్యాలయాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మీడియా ప్రతినిధులతో మంత్రి మాట్లాడుతూ చిన్నజిల్లాలు ఏర్పాటైన తర్వాత కార్యాలయాలు, ఉద్యోగుల సంఖ్య తగ్గిపోతుందని అపోహలు ఉండవని, అలా కాకుండా అన్ని కార్యాలయాలు అలాగే ఉండటమే కాక ఇంకా కార్యాలయాల సంఖ్య పెరుగుతున్నదని ముఖ్యంగా పంచాయతీరాజ్ విభాగం ద్వారా గ్రామాలకు నేరుగా నిధులు రావడం, రహదారుల సంఖ్య పెరగటం వల్ల కొత్త కార్యాలయాల అవసరం ఏర్పడిందని అన్నారు. అందులో భాగంగానే పంచాయతీరాజ్ పర్యవేక్షక ఇంజనీరు నాణ్యత, నిఘా విభాగం ప్రాంతీయ కార్యాలయం మహబూబ్‌నగర్‌లో ప్రారంభించుకోవడం జరిగిదని తెలిపారు. వచ్చే సంవత్సరం నాటికి మహబూబ్‌నగర్ ఇంకా అభివృద్ధి చెందుతుందని, ప్రత్యేకించి జిల్లా పరిషత్ పక్కనే గాంధీ తరహా సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిని నిర్మిస్తున్నామని, వచ్చే సంవత్సరం నాటికి ఇది పూర్తవుతుందని ఆయన తెలిపారు. ఈనెల 16న రాష్ట్ర ముఖ్యమంత్రి పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకాన్ని ప్రారంభిస్తున్నారని, దీంతో జిల్లాలో వ్యవసాయ సాగు పెరగడం ద్వారా అన్ని రంగాలు అభివృద్ధి చెందుతాయని, తద్వారా ఉద్యోగుల సంఖ్య ఇంకా పెరుగుతుందని, ముఖ్యంగా మహబూబ్‌నగర్‌కు వచ్చే ఉద్యోగుల సంఖ్య పెరుగుతుందనితెలిపారు. అన్నింటికి మూలాధారమైన వ్యవసాయం పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకం వల్ల మరింత పెరిగే అవకాశం ఉన్నందున తెలంగాణ అంటే రైతు కడుపునిండా అన్నంపెట్టే స్థాయికి రావ డం వల్ల అన్ని రంగాలు ఇక్కడే అభివృద్ధి చెందేందుకు ఎక్కవ అవకాశాలు ఉన్నాయని మంత్రి పునరుద్ఘాటించారు. జిల్లా పరిషత్ ఛైర్‌పర్సన్ స్వర్ణసుధాకర్‌రెడ్డి, వైస్ ఛైర్మన్ కోడుగల్ యాదయ్య, పంచాయతీరాజ్ ఎస్ఈ శివకుమార్, ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు నరెందర్‌రెడ్డి, డిఈ విష్ణు, మున్సిపల్ ఛైర్మన్ కెసి నరసింహులు, ముడా ఛైర్మన్ గంజి వెంకన్న, జిల్లా గ్రంథాలయ సంస్థ అధ్యక్షులు రాజేశ్వర్‌గౌడ్, ఇతర ప్రజా ప్రతినిధులు, అధికారులు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు.

టెట్‌కు సర్వం సిద్ధం..

-ఎలాంటి పొరపాట్లకు తావివ్వకుండా టెట్ పరీక్షలను సమర్ధవంతంగా నిర్వహించాలి

-టెట్ జిల్లా అబ్జర్వర్, రాష్ట్ర విద్యాశాఖ జాయింట్ డైరెక్టర్ ఉషారాణి

నాగర్‌కర్నూల్ ప్రతినిధి, సెప్టెంబర్ 14 ప్రభాతవార్త: ఉపాధ్యాయ ఉద్యోగాలకు ప్రధానమైన ఉపాధ్యాయ అర్హత (టెట్) నాగర్‌కర్నూల్ జిల్లాలో శుక్రవారం నిర్వహించనున్నట్లు టెట్ పరీక్షలకు సంబంధించిన 36 పరీక్ష కేంద్రాల్లో ఏర్పాట్లు పూర్తి చేసినట్లు టెట్ జిల్లా అబ్జర్వర్, రాష్ట్ర విద్యాశాఖ జాయింట్ డైరెక్టర్ ఉషారాణి తెలిపారు. గురువారం నాగర్‌కర్నూల్ డీఈఓ కార్యాలయంలో చీఫ్ సూపరింటెండెంట్లు,డిపార్ట్‌మెంట్ల అధికారులకు పరీక్షలకు సంబంధించిన మెటరీయల్స్ పంపిణీ కార్యక్రమాన్ని డీఈఓ గోవిందరాజులుతో కలిసి ఆమె పరిశీలించారు. సిబ్బంది నియామకం తదితర అంశాలపై సిబ్బందితో అడిగి తెలుసు కున్నారు. పరీక్షలు ఎలాంటి పొరపాట్లకు తావివ్వకుండా పకడ్బందిగా నిర్వహించిన చీఫ్ సూపరింటెండెంట్లకు ఆమె ఆదేశించారు. నాగర్‌కర్నూల్ పట్టణ కేంద్రంలో 22 పరక్ష కేంద్రాల్లో 5280మంది అభ్యర్థులు,బిజనపల్లి మండల కేంద్రంలో 6పరీక్ష కేంద్రాల్లో 1440మంది అభ్యర్థులు,అచ్చంపేటలో 6 పరీక్ష కేంద్రాల్లో 1440 మంది అభ్యర్థులు, కల్వకుర్తిలో 2 పరీక్ష కేంద్రాల్లో 379 మంది అభ్యర్థులు టెట్ పరీక్ష లకు హాజరు కానున్నట్లు డీఈఓ తెలిపారు. ప్రభుత్వ పరీక్షల నిర్వహణాధికారి రాజశేఖర్‌రావు, ఓపెన్ స్కూల్ కోఆర్డినేటర్ నాగరాజు, జిల్లా సైన్స్ అధికారి కృష్ణారెడ్డి, సీనియర్ అసిస్టెంట్ రవియాదవ్, శ్రీనివాసాచారి, సిబ్బంది వెంకట్, సాయి, సునిల్, పవన్, కృష్ణ తదితరులు ఉన్నారు.

పరీక్ష కేంద్రాలను తనిఖీ చేస్తున్న టెట్ జిల్లా అబ్జర్వర్, రాష్ట్ర విద్యాశాఖ జాయింట్ డైరెక్టర్ ఉషారాణి

సంక్షేమ పథకాల అమలులో తెలంగాణ దేశంలో నెం.1

- సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా పేదలకు మెరుగైన వైద్యసేవలు: ఎంపీ పోతుగంటి రాములు

వంగూరు, సెప్టెంబర్14 ప్రభాతవార్త: వినూత్న సంక్షేమ పథకాల అమలుతో అన్ని వర్గాల ప్రజలకు అందిస్తూ సీఎం కేసీఆర్ పాలనలో తెలంగాణ ప్రభుత్వం దేశంలోనే నెంబరు 1గా నిలుస్తుందని నాగర్‌కర్నూల్ పార్లమెంట్ సభ్యులు పోతుగంటి రాములు అన్నారు. సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా వంగూరు మండలం తుమ్మలపల్లి గ్రామానికి చెందిన అంకిల్లా రాములమ్మ రూ.1,25,000లు, పోల్కంపల్లి గ్రామానికి చెందిన అంకు గోపాల్‌కు రూ.28వేలు, డిండిచింతపల్లి గ్రామానికి చెందిన కాంపల్లి లక్ష్మమ్మ రూ.1లక్ష,నిజాంబాద్ గ్రామానికి చెందిన ఈడమోని సురేష్‌కు రూ.62,500లు, తిరుమలగిరి గ్రామానికి చెందిన ముత్యాలమ్మకు రూ.60వేలు, శాంతాభాయికి రూ.60వేలు, గాజర గ్రామానికి చెందిన ఎం.మహేష్‌కు రూ.26వేల చొప్పున మంజూరైన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను గురువారం ఎంపీ పోతుగంటి రాములు హైదరాబాద్ నగరంలోని నూతన చాంబర్‌లో లబ్దిదారులకు అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంక్షేమ పథకాలలో తెలంగాణ ప్రభుత్వం పెద్దపీట వేస్తోందన్నారు. సీఎం రిలీఫ్ ఫండ్ పేద ప్రజలకు అపన్నహస్తం లాంటిదన్నారు. సబ్బండ వర్గాల సంక్షేమమే లక్ష్యంగా సీఎం కేసీఆర్ నాయకత్వంలోని తెలంగాణ ప్రభుత్వం పనిచేస్తోందన్నారు. కార్యక్రమంలో కేటీఆర్ సేవా సమితి జిల్లా అధ్యక్షులు అంకు సురేందర్ తదితరులు ఉన్నారు.



లబ్ధిదారులకు చెక్కులు అందజేస్తున్న ఎంపీ రాములు

బిసిలకు 50శాతం సీట్లు కేటాయించాలి

బిసి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు, రాజ్యసభ సభ్యులు ఆర్.కృష్ణయ్య డిమాండ్

మహబూబ్‌నగర్ బ్యూరో, సెప్టెంబరు 14 ప్రభాతవార్త: కాంగ్రెస్, బిజెపి, బిఆర్ఎస్ పార్టీలు వచ్చే అసెంబ్లీ ఎన్నికలలో బిసిలకు 50 శాతం సీట్లు కేటాయించాలని బిసి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు, రాజ్యసభ సభ్యులు ఆర్.కృష్ణయ్య డిమాండ్ చేశారు. బిసిసేన రాష్ట్ర అధ్యక్షులు బూరుగుపల్లి కృష్ణయాదవ్ ఆధ్వర్యంలో జడ్చర్ల పట్టణంలోని లయన్స్ క్లబ్‌లో విలేఖరుల సమావేశంలో ఆర్. కృష్ణయ్య మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా చాలా నియోజకవర్గాలలో ప్రజాబలం కలిగిన బిసి నాయకులను పక్కకునెట్టి అగ్రకుల నాయకులకు పెట్టుబడిదారులకు అడిగే పార్టీలో టికెట్లు కేటాయిస్తున్నాయని నియోజకవర్గంలో 60శాతానికి పైగా బిసిలు ఉన్నారని సామాజిక న్యాయస్ఫూర్తితో జనాభా దామాషా ప్రకారం పాలనలో వాటా కావాలని డిమాండ్ చేశారు. ఇది ప్రజాస్వామ్య దేశమని జనాభా దామాషా ప్రకారం విద్యా, ఉద్యోగ రాజకీయ ఆర్థిక పారిశ్రామిక రంగాలలో బిసిలకు సమానవాటా చెందాలని లేనిఎడల వచ్చే ఎన్నికలలో బిసిలు తగిన గుణపాఠం చెబుతారని హెచ్చరించారు. ఏడుశాతం ఉన్న అగ్రకులాల వాళ్లు అన్ని ప్రభుత్వ రంగ సంస్థల్లో 90శాతం వాటా పొందుతున్నారని 93 శాతం ఉన్న బహుజనులు అన్యాయానికి గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్రంలో 18 జిల్లాల నుండి ఈ సామాజిక వర్గానికి చెందిన ఒక్క ఎమ్మెల్యే కూడా లేదని ఇది ప్రజాస్వామ్య స్ఫూర్తికి గొడ్డలిపెట్టని వచ్చే అసెంబ్లీ ఎన్నికలలో అన్ని జనరల్

సమావేశంలో మాట్లాడుతున్న ఆర్. కృష్ణయ్య

స్థానాల్లో బిసి అభ్యర్థులను బరిలోకి దింపుతామన్నారు. కార్యక్రమంలో బిసిసేన రాష్ట్ర అధ్యక్షులు బూర్గుపల్లి కృష్ణయాదవ్, బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఎర్రసత్య నారాయణ, విద్యార్థి సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వేముల రామకృష్ణ, బిసి ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర కృష్ణుడు, జహంగీర్‌పాషా, నిరంజన్, సురభి, విజయ్‌కుమార్, గోపాల్, రామస్వామి,గౌరిశంకర్,కట్ట మురళి సురభిరఘు,నెక్కొండ చారి, శివ రాములు,ఆలూరు నర్సిములు, శ్రీనివాస్, వెంకటేష్, బాలస్వామి తదితరులు పాల్గొన్నారు.

బిఆర్ఎస్ బీటలు కదులుతున్నాయి

- **బిజెపి జిల్లా అధ్యక్షులు వీరబ్రహ్మచారి**

నిరసనలో పాల్గొన్న జిల్లా అధ్యక్షుడు వీరబ్రహ్మచారి, పార్టీ శ్రేణులు

మహబూబ్‌నగర్ బ్యూరో, సెప్టెంబరు 14 ప్రభాతవార్త: టిఆర్ఎస్ ప్రభుత్వం నిరుద్యోగులకు ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని బిజెపి రాష్ట్ర అధ్యక్షులు కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి ఒక్కరోజు ఉపవాస దీక్ష చేపట్టడం జరిగిందని, టిఆర్ఎస్ ప్రభుత్వం పోలీసుల చేత దీక్షను భగ్నం చేయడానికి నిరసనగా బిజెపి పాలమూరు శాఖ ఆధ్వర్యంలో పార్టీ జిల్లా అధ్యక్షుడు వీరబ్రహ్మచారి పార్టీ శ్రేణులతో కలిసి మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలో నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా వీరబ్రహ్మచారి మాట్లాడుతూ బిఆర్ఎస్ ప్రభుత్వం బీటలు కదులుతున్నాయని అర్థమవుతుందని విమర్శించారు. తొమ్మిదేళ్లుగా నిరుద్యోగ యువతకు మోసం చేస్తూ నిరుద్యోగ భృతి ఇస్తానని చెప్పి నమ్మబలుకుతూ కాలం గడిపిన బిఆర్ఎస్ ప్రభుత్వానికి ఇక విఆర్ఎస్ తీసుకునే సమయం దగ్గర పడిందని విమర్శించారు. తెలంగాణ ప్రభుత్వం ఇచ్చిన హామీలు నెరవేర్చాలని శాంతియుతంగా దీక్ష చేపడితే పోలీసుల చేత అణిచివేత ప్రయత్నం చేస్తుందని ఇలాంటి నిరంకుశ పాలన ప్రజాస్వామ్యంలో ఇంతవరకు ఎక్కడ చూడలేదని ఆవేదన వ్యక్తం చేశారు తెలంగాణ సమాజం అంతా చూస్తుందని రానున్న ఎన్నికల్లో తగిన గుణపాఠం చెప్పి బిఆర్ఎస్‌ను ఇంటికి తోలడం ఖాయమని అన్నారు. ఏదైతే ఆశించి తెలంగాణ సాధించుకున్నామో ఆశయాలు నెరవేర్చడంలో బిఆర్ఎస్ ప్రభుత్వం విఫలమైందన్నారు. తెలంగాణలో వచ్చేది బిజెపి ప్రభుత్వమేనని అన్నారు. తెలంగాణ పోరాటంలో అమరులైన అమరవీరుల, ఉద్యమకారుల ఆశయాలు నెరవేర్చేందుకు బిజెపి ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. ఈ నిరసన కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పడాకుల బాలరాజు, జిల్లా ఉపాధ్యక్షులు క్రిస్టియానాయక్, జిల్లా కోశాధ్యక్షులు పాండురంగారెడ్డి, కౌన్సిలర్ చిన్నవీరయ్య, జిల్లా కార్యాలయ ప్రముఖ జాజయంసుబ్రహ్మణ్యం,ఓబిసి మోర్చా జిల్లా అధ్యక్షులు ప్రవీణ్ యాదవ్, పట్టణ అధ్యక్షులు నారాయణయాదవ్, రమేష్, శ్రీశైలం యాదవ్, వీరన్న, మహేష్ పాల్గొన్నారు.

ప్రతి ఒక్క పౌరుడు లైసెన్స్ పొంది ఉండాలి

లైసెన్స్ లబ్ధిదారులకు ఎల్ఎల్ఆర్‌ను అందజేసిన ఎమ్మెల్యే

గద్వాల ప్రతినిధి, సెప్టెంబరు 14 ప్రభాతవార్త: నియోజకవర్గంలో డ్రైవింగ్ లైసెన్స్ లేని యువతకు డ్రైవింగ్ లైసెన్స్ ఇవ్వాలనే సదుద్దేశంతో గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి మెగా ఉచిత డ్రైవింగ్ లైసెన్స్ మేళా నిర్వహించారు. ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో లెర్నింగ్ లైసెన్స్ ధృవపత్రాలను ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి చేతుల మీదుగా లబ్దిదారులకు పంపిణీ చేయడం జరిగింది. కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు అజమ్, మల్దకల్ మండల పార్టీ యూత్ అధ్యక్షుడు ప్రవీణ్, నాయకులు, కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.

ఎన్నికల బందోబస్తు ఏర్పాటుకు సమీక్ష సమావేశం

నారాయణపేట ప్రతినిధి, సెప్టెంబరు 14 ప్రభాతవార్త: రాబోయే సాధరణ ఎన్నికల దృష్ట్యా జిల్లాలో బార్డర్‌ల దగ్గర పటిష్టమైన భద్రతను ఏర్పాటు చేయాలని గురువారం ఉదయం కలెక్టర్ చాంబర్‌లో జిల్లా కలెక్టర్ అధ్యక్షతన జరిగిన ఇంటలిజెన్స్ కమిటి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ కమిటి సభ్యులకు సలహాలు సూచనలు చేశారు. జిల్లాలో 7 చెక్‌పోస్టులు ఏర్పాటు చేయాలని అందులో ఒక్కటి ఇంటిగ్రేటెడ్ చెక్ పోస్టులను పటిష్టం చేయాలన్నారు. గత ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఎన్నికల సమయంలో లిక్కర్‌పై దృష్టి సారించింది. అక్రమ రవాణాకు చెక్ పెట్టాలన్నారు. ఓటర్లను ప్రలోభాలకుగురి కాకుండా తగిన చర్యలు చేపట్టాలన్నారు. సమావేశంలో జిల్లా ఎస్పీ వెంకటేశ్వర్లు, అదనపు కలెక్టర్ మయాంక్ మిత్తల్, అశోక్‌కుమార్, ఇన్‌కం టాక్స్ అధికారి రవి, ఆర్టీఓ వీరస్వామి, డీఎస్పీ సత్యనారాయణ, నారాయణరావు, కలెక్టర్, సూపరింటెండెంట్ తదితరులు పాల్గొన్నారు.

భక్తుల అవస్థలు పట్టవా..?!

- **పుష్కరస్నానంకు నోచుకోని భక్తులు..**
- **భక్తులకు ట్రాఫిక్ ఇబ్బందులు**
- **భక్తుల ఆదాయం తప్ప.. సౌకర్యాలు నిల్**

నీళ్లు లేక వెలవెలబోతున్న పుష్కరిణి

చిన్నచింతకుంట, సెప్టెంబరు14 ప్రభాతవార్త: శ్రీ కురుమూర్తి స్వామి కొరకు వచ్చే భక్తులకు అధికారులు మాత్రం సరైన సౌకర్యాలు కల్పించడంలో పూర్తిగా విఫలమయ్యారని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. భక్తుల నుంచి ఆదాయాన్ని చూస్తూనే తప్ప వారికి సరైన సౌకర్యాలు కల్పించడం లేదు. కొండ దిగువన జాతర మైదానంలో ఇష్టారీతిలో వాహనాలు నిలపడంతో సాధారణ భక్తులు స్వామివారి కొండకు వెళ్లేందుకు ఎన్నో అవస్థలను పడుతూ స్వామిని దర్శించుకుంటున్నారు. శ్రావణమాసం చివరి అమావాస్య కావడంతో భక్తుల రద్దీ అధికంగా ఉంటుందని తెలిసిన దేవస్థాన అధికారులు మాత్రం వాలంటీర్లను ఏర్పాటు చేసి భక్తులకు ఇబ్బందులు కలగకుండా చూడాల్సి ఉన్నా పట్టించుకోవడం లేదని విమర్శలు వస్తున్నారు. జాతర మైదానంలో వాహనాల పార్కింగ్ ఏర్పాటు చేస్తే కొండ దిగువన భక్తుల

ఘనంగా హిందీ దివస్..

- జాతీయ భాష హిందీ వికాసానికి ప్రతి ఒక్కరూ తోడ్పడాలి
- జిల్లా విద్యాశాఖ అధికారి గోవిందరాజులు

హిందీ దివస్ కార్యక్రమంలో పాల్గొన్న హిందీ పండితులు

నాగర్‌కర్నూల్ ప్రతినిధి, సెప్టెంబర్ 14 ప్రభాతవార్త: జాతీయ భాష హిందీ వికాసానికి ప్రతి హిందీ ఉపాధ్యాయుడు కృషి చేయాలని నాగర్‌కర్నూల్ జిల్లా విద్యాశాఖ అధికారి గోవిందరాజులు అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని సాయి గార్డెన్స్‌లో రాష్ట్రీయ ఉపాధ్యాయ పండిత పరిషత్ హిందీ అధ్యాపక మంచు ఆధ్వర్యంలో నిర్వహించిన హిందీ దివస్ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రాథమిక స్థాయి నుంచి విద్యార్థులకు హిందీ పట్ల ఆసక్తి పెంచే విధంగా ఉపాధ్యాయులు కృషి చేయాలన్నారు. హిందీ నేర్చుకోవడం వల్ల దేశంలో ఏ ప్రాంతానికైనా స్వేచ్ఛగా తిరగగలుగుతామని ఆయన అన్నారు. హిందీ మాధ్యమంలో చాలా రాష్ట్రాలు విద్యాబోధన చేస్తున్నాయని ఆయన గుర్తు చేశారు. హిందీ ప్రపంచంలో 2వ భాషగా గుర్తింపు పొందిందన్నార. ఆయా పాఠశాలల్లో హిందీ భాషలో పద్య పోటీలను కవితలను ప్రోత్సహించాలన్నారు. హిందీ భాషాభివృద్ధికి ఎలాంటి సహాయ సహకారాలు కావాలన్న అందించుటకు జిల్లా విద్యాశాఖ ఎల్లప్పుడు అండగా ఉంటుందని ఆయన హామీ ఇచ్చారు. కార్యక్రమంలో రాష్ట్ర ఆర్‌యూపీపీ అధ్యక్షులు జగదీష్, ప్రధాన కార్యదర్శి నరసింహ్ములు, జిల్లా అధ్యక్షులు విజయ్‌కుమార్, హిందీ అధ్యాపక మంచు నాగర్‌కర్నూల్ జిల్లాఅధ్యక్షులు ఖాజా, అరుణ్, జిల్లా నాయకులు మహమ్మద్, బురాన్, సాజీద్, రూప్లానాయక్, రమేష్, మల్లయ్య, నాగేశ్వర్, రెహనాబేగం తదితరులు ఉన్నారు.

సిమెంట్ బ్యాగులు అందజేత

సిమెంట్ బ్యాగులు అందజేస్తున్న దృశ్యం

కల్వకుర్తిరూరల్, సెప్టెంబర్ 14 ప్రభాతవార్త: కల్వకుర్తి మండలంలోని పంజుగుల గ్రామానికి చెందిన పెరుమాల్ల నీలమ్మకు ఉండటానికి ఇల్లు లేక గుడిసెలో నివసిస్తుంది. ఆమె ఆర్థిక పరిస్థితి తెలుసుకున్న ఉప్పల చారిట బుల్ ట్రస్ట్ చైర్మన్, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు ఉప్పల వెంకటేష్ నీలమ్మకు ఇంటి నిర్మాణం చేయించి ఇస్తానని ఇచ్చిన హామీలో భాగంగా గురువారం నీలమ్మకు ట్రస్ట్ తరుపున ఇంటినిర్మాణానికి సిమెంట్ బ్యాగులు, ఇటుక, ఇసుకను అందించారు. నీలమ్మ కుటుంబ సభ్యులుఉప్పలవెంకటేష్‌కు రుణపడి ఉంటామని పేర్కొన్నారు.

డోర్ టు డోర్ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు

కెటిదొడ్డి, సెప్టెంబరు14 ప్రభాతవార్త: మండల కేంద్రంలో గురువారం ఏఐసిసి యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాహుల్‌గాంధి నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర పిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి పిలుపు మేరకు జోగులాంబ గద్వాల జిల్లా అధ్యక్షుడు పటేల్ ప్రభాకర్‌రెడ్డి, జిల్లా జడ్పీ ఛైర్‌పర్సన్ కాంగ్రెస్ పార్టీ నాయకురాలు సరిత తిరుపతయ్య ఆదేశానుసారం కెటిదొడ్డి గ్రామంలో డోర్ టు డోర్ కార్యక్రమంలో భాగంగా కాంగ్రెస్ పార్టీ పోస్టర్లను కార్యకర్తలు అతికించడం జరిగింది. అదేవిధంగా రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ హస్తం గుర్తుపై మీ అమూల్యమైన ఓటువేసి గద్వాలలో కాంగ్రెస్ పార్టీని భారీ మెజార్టీతో గెలిపించాలని ఇంటింటికి వెళ్లి ఓటర్లకు చెప్పారు. కార్యక్రమంలో కెటిదొడ్డి గ్రామ సింగిల్ విండో డైరెక్టర్ సురేష్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులుశేషాద్రి, కృష్ణ, రాములు, ఎద్దువీరన్న, డి.వీరన్న, గోవిందు పాల్గొన్నారు.

శ్రీపాగుంట లక్ష్మి వెంటేశ్వరస్వామి కళ్యాణంలో పాల్గొన్న జడ్పీ ఛైర్‌పర్సన్

కెటిదొడ్డి, సెప్టెంబరు14 ప్రభాతవార్త: గద్వాల నియోజకవర్గం కెటిదొడ్డి మండల పరిధిలోని వెంకటాపురం గ్రామంలో కొండపై వెలసిన పాగుంట వెంకన్న స్వామివారిని శ్రావణమాసం చివరి రోజు సందర్భంగా జడ్పీ ఛైర్‌పర్సన్ సరిత తిరుపతయ్య దర్శించుకోవడం జరిగింది. వారికి ఆలయ కమిటి సభ్యుల ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు అందజే శారు. ఛైర్‌పర్సన్ సరితమ్మ కళ్యాణోత్సవంలో పాల్గొని మొక్కులు తీర్చుకున్నారు. అనంతర రథోత్సవం ప్రారంభించారు. కార్యక్రమంలో ఆలయ కమిటి సభ్యులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

కంసాన్‌పల్లి సర్పంచ్‌ను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే

ఉప్పునుంతల, సెప్టెంబరు 14 ప్రభాతవార్త : మండలంలోని కంసాన్‌పల్లి గ్రామ సర్పంచ్, సీనియర్ న్యాయవాది లక్ష్మినారాయణ అనారోగ్యానికి గురి కావడంతో గురువారం నాగర్‌కర్నూల్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు, అచ్చంపేట మాజీ ఎమ్మెల్యే డా. చిక్కుడు వంశీకృష్ణ పరామర్శించారు. గత కొన్నిరోజుల నుంచి సర్జరీ కావడంతో ఆయన ఆరోగ్య పరిస్థితులు అడిగి తెలుసుకున్నారు. ఆయనతో పాటు కాంగ్రెస్ పార్టీ తాలూకా నాయకులు, సీనియర్ న్యాయవాది గంగాపురం రాజేందర్, బల్మూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మల్‌రెడ్డి, వెంకట్‌రెడ్డిలు ఉన్నారు.

చంద్రబాబు త్వరగా బయటికి రావాలని ప్రత్యేక పూజలు

పెబ్బేరు, సెప్టెంబర్ 14, ప్రభాతవార్త : టీడీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి చంద్ర బాబు నాయుడు స్కిల్ డెవలప్ మెంట్ కేసులో చంద్రబాబుకు హైకోర్టు రిమాండ్ విధించిన సంగతి తెలిసిందే, చంద్రబాబు త్వరగా బయటికి రావాలని గురువారం తెలుగుదేశం పార్టీ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి రామన్ గౌడ్ జోగులాంబ జిల్లా బిబుపల్లి ఆంజనేయస్వామి ఆలయంలో 108 కొబ్బరి కాయలు కొట్టి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మురళిగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

పాల్‌కొండ స్టేజి వద్ద రోడ్డు ప్రమాదం..

-ఎంపీటీసీ భర్తకు తీవ్రగాయాలు

భూత్పూర్, సెప్టెంబర్14, ప్రభాతవార్త : గురువారం భూత్పూర్ పట్టణ శివారు పాల్‌కొండ స్టేజి వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో తాటికొండ ఎంపీటీసీ వెంకటేశ్వరమ్మ భర్త శ్రీశైలంకు తీవ్రగాయాలు కాగా స్థానికులు ఆయనను జిల్లా ఆసుపత్రిలో చేర్పించారు. జిల్లా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న శ్రీశైలంను భూత్పూర్ మండల పరిషత్ చైర్మన్ కదిరే శేఖర్‌రెడ్డితో పాటు జిల్లా పరిషత్ చైర్ పర్సన్ స్వర్ణసుధాకర్‌రెడ్డి, వైస్ ఎంపిపి నరేష్‌గౌడ్, తాటికొండ సర్పంచి వెంకటయ్యలు పరామర్శించారు. శ్రీశైలానికి మెరుగైన వైద్యం అందించాలని జిల్లా ఆసుపత్రి వైద్యుల్ని ఎంపిపి, జెడ్పీ చైర్ పర్సన్ కోరారు.

శాంతియుతంగా పండుగలు జరుపుకోవాలి

● వనపర్తి జిల్లా ఎస్పీ రక్షిత కె మూర్తి

వనపర్తి క్రైం, సెప్టెంబర్ 14, ప్రభాతవార్త: మత సామరస్యం, సహోదర భావంతో పండుగలు జరుపుకోవాలని వనపర్తి జిల్లా ఎస్పీ రక్షిత కే మూర్తి తెలిపారు. జిల్లా పరిధిలోని అన్ని వర్గాల మత పెద్దలతో గణేష్ చతుర్థి, మిలాద్ ఉన్ నబిల పండుగల నేపథ్యంలో గురువారం శాంతి సంక్షేమ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి పండుగను ప్రశాంత వాతావరణంలో అన్ని కులమతాలకు చెందిన ప్రజలు శాంతియుతంగా జరుపుకోవాలని కోరారు. ఇక నుంచి ప్రతి ఏడాది ప్రతి పండుగను శాంతియుత వాతావరణంలో జరుపుకునేలా పిస్ కమిటీ సమావేశాలు నిర్వహించే విధంగా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. వినాయ విగ్రహాలు ఏర్పటు చేసే వారు అన్ని వివరాలతో 15వ తేదీ లోపు సంబందిత పోలీస్ స్టేషన్‌లో అప్లికేషన్ నింపి ఇవ్వాలి. అప్లికేషన్ వివరాల ఆదారంగా పోలీస్ అధికారులు మండపం వద్దకు వెళ్లి పరిశీలించి తీసుకోవాల్సిన జాగ్రత్తలను సూచించాలని పేర్కొన్నారు. గత ఏడాది జిల్లాలో 12, 22 పైన విగ్రహాలు ఏర్పాటు చేశారని తెలిపారు. రాబోవు రోజుల్లో ఎన్నికలు ఉంటాయి కావున గత సంవత్సరం కంటే విగ్రహాలు ఎక్కువగా ఏర్పాటు చేస్తారని తెలిపారు. ప్రతి ఏడాది జిల్లాలో అన్ని మతాలకు చెందిన ప్రజలు సోదర భావంతో, శాంతియుత వాతావరణంలో పండగలను జరుపుకుంటూ, మత సామరస్యానికి ప్రతీకగా నిలుస్తున్నారని గుర్తు చేశారు. కొందరు సోషల్ మీడియా ద్వారా అసత్య ప్రచారాలు, పుకార్లు, ఇతరుల మనోభావాలు దెబ్బతినే విధంగా అభ్యంతరకర పోస్టులు పెట్టే అవకాశం ఎక్కువగా ఉన్నందున ప్రజలు అట్టి పోస్టులను చూసిన వెంటనే ప్రతిస్పందించకుండా, సంయమనం పాటించాలని సూచించారు. సోషల్ మీడియా లో వస్తున్న విషయాల పై నిజ, నిజాలను తెలుసుకునే ప్రయత్నం చేయాలని కోరారు. సంబంధిత పోలీస్ అధికారుల దృష్టికి తీసుకురావాలే తప్ప చట్టాన్ని చేతుల్లోకి తీసుకోవద్దని

సమావేశంలో మాట్లాడుతున్న ఎస్పీ రక్షిత కె మూర్తి

వారిపై కూడా చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. గణేష్ మండపాల వద్ద బద్యత కలిగిన నిర్వహణ కమిటీ సభ్యులు, సీసీ కెమెరాల ఏర్పాటు, షాట్ సర్క్యూట్ కాకుండా జాగ్రత్తలు వహించాలని, ఎనిర్వహణ సభ్యులు పోలీసులకు సహకరిస్తూ శాంతియుత వాతావరణంలో పండుగ జరుపుకునేందుకు కృషి చేయాలని తెలిపారు. పీస్ కమిటీ సభ్యులకు ఏదైనా సమాచారం కానీ, సహాయం కోసం స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్లు మధుసుధన్, కొంతమంది పోలీస్ అధికారులతో ఒక ప్రత్యేకమైనా టీంను ఏర్పాటు చేయడం జరిగిందని వారఉ ఎల్లప్పుడు అందుబాటులో ఉంటారని పేర్కొన్నారు. గణేష్ నిమరజ్జం మిలాద్ ఉన్ సబి వేడుకలు ఒకేరోజు వచ్చాయని ఇక్కడ ఇలాంటి అవాంఛనీయ సంఘలనులు చోటు చేసుకోకుండా ఉత్సవాలను సంతోషంగా జరుపుకునేలా పోలీసుబందోబస్తు ఏర్పాటు చేయాలని అధికారులకు సూచించారు. త్రీ ఫేస్ బందోబస్తు ఏర్పాటు చేసుకోవాలి ఫేస్ 1 లో విగ్రహ ప్రతిష్ఠాపనకు దశలో అప్లికేషను ఫామ్స్ పంపిణీ చేయడం, ఆన్‌లైన్ సదుపాయన్ని ప్రచారం చేయడంతోపాటు విగ్రహాల విక్రయ కేంద్రాలు, ఊరేగింపు మూర్గాల్లో బందోబస్తును ఏర్పాటు చేయాలని సూచించారు. ఫేస్ 2 వినాయక విగ్రహాలను సందర్శించి పరిస్థితులను సమీక్షించాలన్నారు. ఫేస్ 3 వినాయక నిమజ్జనం, శాభయాత్ర కోసం ఇతర శాఖల అధికారులు సమన్వయ సమావేశాలు నిర్వహించి నిమజ్జనానికి అవసరమైన ఏర్పాట్లు, చెరువుల ఎంపిక రోడ్ల మరమ్మత్తులు, విద్యుత్, మంచినీటి సౌకర్యం వంటి మౌలిక వసతుల ఏర్పాట్లు చేయాలని చెప్పారు. మండపాల దగ్గర ఫైర్ సేఫ్టీ ఎలక్ట్రిక్ సేఫ్టీ ఉండేలా నాణ్యమైన విద్యుత్ వైర్లను ఉపమోగించాలని తెలిపారు. సుప్రీంకోర్టు ఉత్తర్వుల ప్రకారం మండపాల వద్ద రాత్రి 10 గంటల వరకు మాత్రమే స్పీకర్లు వినియోగించాలని సూచించారు. మండపాల్లో డీజే ఏర్పాటుకు అనుమతి లేదని స్పష్టం చేశారు. మండలపాల్లో వాలంటీర్లను తప్పక ఏర్పాటు చేసుకోవాలని తెలిపారు. ఎన్సీసి, విద్యార్థులు యువతను వాలంటీర్స్‌గా తీసుకుని పోలీస్ స్టేషన్లో వారికి శిక్షణ కార్యక్రమాలను ఎనిర్వహించాలని తెలిపారు. ఏదైనా సమస్యత్మక ప్రాంతాలు ఉంటే అక్కడ వారి కమ్యూనిటీకి సంబంధించిన వాలంటీర్లను ఏర్పాటు చేయాలి. వినాయక నిమజ్జనం శోభయాత్ర సమయంలో గత ఏడాది ఉపయోగించిన రూట్ మ్యాప్‌ని ఏదైనా అత్యవసర పరిస్థితులు తప్ప మార్చకూడదని సూచించారు. నిమజ్జం శోభయాత్ర సమయంలో ముందు వెనకాల పోలీస్ పైలట్ ఏర్పాటు చేసుకొని రూట్‌లో ఎటాంటి ఇబ్బందులు లేకుండా చూసుకోవాలన్నారు. గురువారం నుంచి పండుగ ముగింపు వరకు అన్ని మతాలకు సంబంధించిన సమస్యత్మక ప్రాంతలను గుర్తించాలని తెలిపారు. వాటిపై నిరంతరం నిఘా ఉంచాలి. అట్టి ప్రాంతాల్లో ఏదైనా సమస్య ఉంటే తక్షణమే స్పందించాలని ఆదేశించారు. ప్రతిరోజు ఆంటీ డిసిగ్రేషన్ డ్రిల్ నిర్వహించాలని సూచించారు. సోషల్ మీడియాలో రెచ్చే గొట్టే వ్యాకాలు చేస్తూ, లా అండ్ ఆర్డర్ సమస్య వచ్చే విధంగా ప్రవర్తించే వారిని గుర్తించి బైండోవర్ చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలోజడ్పి చైర్మన్ లోకనాథ్‌రెడ్డి, డీఎస్పీ ఆనంద్‌రెడ్డి, సిఐలు, ఎస్సైలు, హిందూ, ముస్లిం, క్రిస్టియన్‌మత పెద్దలు పాల్గొన్నారు.

అయుష్మాన్ భవ కార్యక్రమం విజయవంతం చేయాలి

-జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ కె.సుధాకర్‌లాల్

కల్వకుర్తి, సెప్టెంబర్14 ప్రభాతవార్త: కల్వకుర్తి పట్టణంలోని టీఎన్జీవో భవన్‌లో ఆశా కార్యకర్తలకు అయుష్మాన్ భవ కార్యక్రమంపై శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి డాక్టర్ కె.సుధాకర్‌లాల్ హాజరై మాట్లాడుతూ జిల్లాలో అయుష్మాన్ భవ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని, ఈ నెల 17 నుంచి రోజు వారీగా రక్తదాన శిబిరాల నిర్వహణ, ఎన్సిడీ, టీబీ, ఆరోగ్య మేళా, మెంటల్ మెల్త్, పాలియేటివ్, తల్లిబిడ్డల ఆరోగ్య సేవలపై అవగాహన కల్పించి ఆరోగ్య శాఖలో అమలవుతున్న కార్యక్రమాల అమలును ఖచ్చితంగా అమలు చేయాలని, ఏ ఒక్కరు అలసత్వం లేకుండా జిల్లాలోని ప్రతి పౌరుడిని అయుష్మాన్ భవలో భాగస్వామ్యం చేస్తూ విజయవంతం చేయాలని, ప్రైవేటు ఆసుపత్రుల్లో సీజేరియన్ కేసులు తగ్గించాలని, భ్రూణ హత్యల నివారణ చేపట్టాలని అధికారులు, ఆశా కార్యకర్తలను ఆదేశించారు. కార్యక్రమంలో డిప్యూటీ డీఎంహెచ్ఓ డాక్టర్ భీమ్లనాయక్, ఎన్.ఎచ్.ఎమ్.డి.పి.ఓ రేనయ్య, అసిస్టెంట్ మలేరియా అధికారి ఆర్.శ్రీనివాసులు, హెల్త్ ఎడ్యూకేటర్ నటరాజు, వెంకటయ్య, మంగమ్మ, వెంకటమ్మ, వైద్య ఆరోగ్య శాఖ అధికారులు, డివిజన్‌లోని ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ కె.సుధాకర్‌లాల్

అభివృద్ధికి ఆకర్షితులయ్యే చేరికలు

● కొల్లాపూర్ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్‌రెడ్డి ● వివిధ పార్టీలకు చెందిన 150 మంది కార్యకర్తలు బిఆర్ఎస్‌లో చేరిక

వీపనగండ్ల, సెప్టెంబర్14, ప్రభాతవార్త: వీపనగండ్ల మండల కేంద్రంలో గురువారం నాడు వివిధ పార్టీలకు చెందిన దాదాపు 150 మంది నాయకులు యువకులు బిఆర్ఎస్ కొల్లాపూర్ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో పార్టీలో చేరారు. పార్టీలో చేరిన వారికి గులాబీ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించిన ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే హర్షవర్ధన్‌రెడ్డి మాట్లాడుతూ, కేసీఆర్ పాలనలో అన్ని వర్గాలకు సంక్షేమ ఫలాలు అందుతున్నాయని, తెలంగాణ కేసీఆర్ పాలనలో అన్ని వర్గాలకూ సంక్షేమ ఫలాలు అందుతున్నాయని, తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి, సంక్షేమంలో అద్భుతమైన ప్రగతి సాధిస్తోందని, కేసీఆర్ ప్రభుత్వం గొప్పగా తెలంగాణ రాష్ట్రాన్ని పరిపాలిస్తున్నారని సీఎం కేసీఆర్ దార్శనిక పాలనలో ప్రతి పల్లెకూ అభివృద్ధి, సంక్షేమంలో అద్భుతమైన ప్రగతి సాధిస్తోందని, కేసీఆర్ ప్రభుత్వం గొప్పగా తెలంగాణ రాష్ట్రాన్ని పరిపాలిస్తున్నారని సీఎం కేసీఆర్ దార్శనిక పాలనతో ప్రతి పల్లెకూ అభివృద్ధి ఫలాలు, ప్రతి ఇంటికి సంక్షేమ పథకాలు అందుతాయి అని ఎమ్మెల్యే అన్నారు. బిఆర్ఎస్ పార్టీని నమ్మి చేరిన వారికి అన్ని విధాలా అండగా ఉంటామని. నాయకులకు కార్యకర్తలకు ఏ కష్టం వచ్చినా కంటికి రెప్పలా కాపాడుకుంటామనిఎమ్మెల్యే హర్షవర్ధన్‌రెడ్డి అన్నారు. అందరం కలిసి కట్టుగా బిఆర్ఎస్ పార్టీ కోసం పనిచేద్దామని, కొల్లాపూర్ ప్రాంత అభివృద్ధి మన అందరి ధ్యేయం లక్ష్యం అని అందరూ భాగస్వాములు కావాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. సిఎం కేసీఆర్, బిఆర్ఎస్ ఎపార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, పురపాలకశాఖమంత్రి కేటీఆర్ సహకారంతో భవిష్యత్తులో కొల్లాపూర్ నియోజవర్గంను అభివృద్ధిలో మరింత ముందుకు తీసుకెళ్తానని ఎమ్మెల్యే అన్నారు. మహిళల కోసం షాదీ ముబారక్ కళ్యాణ లక్ష్మి వంటి పథకాలను పెట్టారని అదేవిధంగా ఈ నెల 16 న పాలమూరు, రంగారెడ్డి ప్రాంభించడానికి ముఖ్యమంత్రి చంద్రశేఖర్ వస్తున్నందున ప్రజలు మహిళలు టిఆర్ఎస్ కార్యకర్తలు పెద్ద ఎత్తున బహిరంగ సభలో పాల్గొని విజయవంతం చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కమలేశ్వరరావు ఎంపిటిసి భాస్కర్ రెడ్డి రైతు సమన్వయ సమితి మండల అధ్యక్షులు మల్లయ్య యాదవ్, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు కరుణాకర్‌రెడ్డి, మార్కెట్ డైరెక్టర్ సాయిబాబు, ఎండి రజాక్ , కురుమయ్య, సురేందర్‌రెడ్డి, రఘునాథ్‌రెడ్డి, ఎత్తం బాలస్వామి, కల్వరాల బిఆర్ఎస్ నాయకులు రవీందర్‌రెడ్డి, సర్దార్ ప్రజాప్రతినాధులు కార్యకర్తలు ఉన్నారు.

ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్‌రెడ్డి ఆధ్వర్యంలో బిఆర్ఎస్‌లో చేరిన వివిధ పార్టీల నాయకులు , కార్యకర్తలు

హామీలు అమలు చేయడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలం

అమరచింత, సెప్టెంబర్ 14, ప్రభాతవార్త: రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు ప్రజలకు ఇచ్చిన హామీలను పూర్తిగా విస్మరించారని బీజేపీ రాష్ట్ర నాయకులు బీజేవైఎం రాష్ట్ర అధికార ప్రతినిధి ఎం.రాజు అన్నారు. బిజెపి రాష్ట్ర అధ్యక్షులు కిషన్ రెడ్డి టిఆర్ఎస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలని హైదరాబాదులో ఇందిరాపార్క్ దగ్గర దీక్ష చేస్తున్న విషన్ రెడ్డిని పోలీసులు అక్రమ అరెస్టు నివసిస్తూ గురువారం బిజెపి పార్టీ ఆధ్వర్యంలో అమరచింత పట్టణంలో నిరసన ర్యాలీ నిర్వహించిన అనంతరం బిజెపి కట్ట దగ్గర ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ, దళితులకు ఎన్నికలలో మూడెకరాల భూమి ఇస్తానని హామీ ఇచ్చిన ఇప్పటివరకు దళితులకు భూమి పంచకుండా దళితులను మోసం చేయడానికి దళిత బంధు పేరుతో మరోసారి దళితులను మోసం చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం కుట్ర పండుతుందని దళితులు అప్రమత్తంగా ఉండాలని ఆయన కోరారు. అలాగే ఇండ్లు లేని పేదలకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇస్తామని, నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి ఇస్తామని, ఉద్యోగాలుకల్పిస్తామని, గిరిజన బంధు ఇస్తామని అనేక హామీలు ఇచ్చాన ఇప్పటివరకు రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయడం లేదని వార

న్నారు. ప్రజా సమస్యలను పరిష్కరించాలని బిజెపి నాయకులు ఆందోళన చేస్తుంటే రాష్ట్ర ప్రభుత్వం పోలీసులతో అరెస్టులు చేస్తున్నారని బిజెపి నాయకులు, కార్యకర్తలు అరెస్టులకు భయపడరని రాబోయే రోజుల్లో తెలంగాణ రాష్ట్రంలలో బిజెపి అధికారంలో కి వస్తుందని ప్రజలందరూ ధైర్యంగా ఉండాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో బిజెపి పట్టణ అధ్యక్షులు క్యామ భాస్కర్, బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు నరాల నారాయణ, బిజెపి జిల్లా కార్యదర్శి మరాఠీ అశోక్ కుమార్, బిజెపి మండలఅధ్యక్షులు కురువ హరీష్, బిజెపి నాయకులు మల్లారెడ్డి, భీమిరెడ్డి, పాలరుపల్లి సురేష్, నరసింహ, యోబు తదితరులు పాల్గొన్నారు.

సీఎం కేసీఆర్ దిష్టిబొమ్మ దహనం

కల్వకుర్తి, సెప్టెంబర్ 14 ప్రభాతవార్త: నిరుద్యోగల కోసం బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు కిషన్‌రెడ్డి దీక్ష చేపడుతుంటే సీఎం కేసీఆర్ ప్రభుత్వం అక్రమంగా అరెస్ట్ చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని, అక్రమ అరెస్ట్‌ను నిరసిస్తూ బీజేవైఎం ఆధ్వర్యంలో కల్వకుర్తి పట్టణంలోని పాలమూరు చౌరస్తాలో సీఎం కేసీఆర్ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా బీజేవైఎం కల్వకుర్తి అసెంబ్లీ కన్వీనర్ పద్మ అనిల్ ముదిరాజ్ మాట్లాడుతూ నిజాం నిరంకుశ పాలనను తలపించే విధంగా కేసీఆర్ పాలన ఉందని, నిరుద్యోగులకు రావాల్సిన నిరుద్యోగ భృతి, ఉద్యోగాలుకల్పించడంలో కేసీఆర్ విఫలమయ్యారని ఆయన పేర్కొన్నారు. టీఎస్‌పీఎస్‌సీ పేపర్‌లీకుల వల్ల ఎంతో మంది విద్యార్థుల జీవితాలు బుగ్గిపాలు చేశారని, మరియు వెంటనే విద్యార్థులకు, నిరుద్యోగులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు కృష్ణగౌడ్, శేఖర్‌రెడ్డి, సురేందర్‌గౌడ్, నరేష్‌గౌడ్, బాలగౌడ్, బాబీ, పద్మ గణేష్, విజయేందర్, శివ, సతీష్, పెద్దారిపర్వతాలు, మల్లేష్, శేఖర్‌రెడ్డి, లక్ష్మినరసింహ, దినేష్, అవినాష్, మధు, రాజు, సురేష్, రాజ్‌కుమార్, మధుకర్ తదితరులు ఉన్నారు.

అంగన్వాడి ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలి

సిఐటియు జిల్లా అధ్యక్షులు మండ్లరాజు

పెబ్బేరు, సెప్టెంబర్ 14, ప్రభాతవార్త: అంగన్వాడీ ఉద్యోగులు సమస్యలు పరిష్కరించుకుంటే ప్రభుత్వ కార్యక్రమాలను అడ్డుకుంటామని సిఐటియు జిల్లా అధ్యక్షులు మండ్లరాజు అన్నారు. మంగళవారం అంగన్వాడీ సమ్మెకు సంఘీభావంగా మార్కెట్ యార్డ్ నుండి సిడిపిఓ ఆఫీస్ వరకు భారీ ర్యాలీ నిర్వహించి ఆఫీస్ ముందు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అంగన్వాడీ ఉద్యోగులను పర్మినెంట్ చేయాలని కనీస వేతనం రూ.26,000 వేలు చెల్లించాలని సుప్రీంకోర్టు తీర్పు ప్రకారంగ్రాట్యుటీ అమలు చేయాలన్నారు. రిటైర్మెంట్ బెనిఎట్ టీచర్ కు రూ.10 లక్షలు, హెల్పర్ కు రూ.5 లక్షలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో శాంతాబాయి, సుగుణ భాయ్, శారద, భారతి, లక్ష్మి గోవిందమ్మ, వెంకటేశ్వరమ్మ, లలిత తదితరులు పాల్గొన్నారు.

అధికారులు సమన్వయంతో పనిచేయాలి

-భూత్పూర్ ఎంపిపి చైర్మన్ కదిరే శేఖర్‌రెడ్డి

సమావేశంలో మాట్లాడుతున్న ఎంపిపి అధ్యక్షుడు కదిరే శేఖర్‌రెడ్డి

భూత్పూర్, సెప్టెంబర్14, ప్రభాతవార్త: అధజకారులు స్థానిక ప్రజాప్రతినిధులు, సర్పంచులతో కలసి అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఎంపిపి కదిరే శేఖర్‌రెడ్డి అన్నారు. గురువారం జరిగిన భూత్పూర్ మండల సర్వ సభ్య సమావేశాశంలో సభ్యులు అడిగిన ప్రశ్నలకు సమాధానంగా అధికారులు తమ పరిధిలోని సర్పంచులు, ప్రజాప్రతినిధులతో కలిసి అభివృద్ధే ధ్యేయంగా పనిచేయాలని సూచించారు. సమావేశానికి భూత్పూర్ జెడ్పీటీసీ, జిల్లా పరిషత్ చైర్పర్సన్ స్వర్ణసుధాకర్‌రెడ్డి గౌరవసభ్యురాలిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా సభ్యులనుద్దేశించి ఎంపిపి మాట్లాడుతూ ఆయా గ్రామాల్లో అభివృద్ధి పనులకు అందరూ సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైఎంపిపి నరేష్‌గౌడ్, ఎంపిడీఓమున్నిబేగం ఇతరఅధికారులతో పాటు ఆయా గ్రామాల ఎంపిటీసీలు, సర్పంచులు పాల్గొన్నారు.

సీఎం కేసీఆర్ దిష్టిబొమ్మ దహనం

భూత్పూర్, సెప్టెంబర్ 14, ప్రభాతవార్త: బీజేపీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్‌రెడ్డి దీక్షను రాష్ట్ర ప్రభుత్వం భగ్నం చేయడాన్ని నిరసిస్తూ గురువారం భూత్పూర్ పట్టణ బీజేపీ నాయకులు, కార్యకర్తలు భూత

భక్తులతో కిక్కిరిసిన కురుమూర్తి

కురుమూర్తికి పోటెత్తిన భక్తులు

చిన్నచింతకుంట, సెప్టెంబరు 14 ప్రభాతవార్త: పేదల తిరుపతిగా పేరుగాంచిన శ్రీ కురుమూర్తి ఆలయం భక్తులతో కిక్కిరిసింది. గురువారం శ్రావణమాసం చివరి అమవాస్య కావడంతో జిల్లా నలుమూలల నుంచే కాకుండా పల్లె ప్రాంతాల నుంచి భక్తులు భారీగా తరలివచ్చారు. ఉదయం నుంచే కొండ దిగువ నుంచి స్వామివారి సన్నిధి వరకు ప్రధాన క్యూలైన్లలో భక్తులు బారులు తీరి స్వామి వారిని దర్శించుకున్నారు. భక్తుల గోవింద నామస్మరణతో కాంచన గుహ పులక రించింది. స్వామివారి ప్రధానాలయం వద్ద సిబ్బంది లేక భక్తులు భారికేడ్లను ఎక్కి స్వామివారి ప్రధానాలయంలోకి వెళ్తున్న భక్తులు స్వామిని దర్శించుకుని వస్తున్న భక్తులతో రద్దీగా మారింది. భక్తులు క్యూలైన్లల వద్ద సిబ్బంది లేక భక్తు లు ఎక్కడపడితే వెళ్లడంతో గందరగళం నెలకొంది. ఇప్పటికైనా దేవస్థాన అధికా రులు స్వామివారి ప్రధానాలయం వద్ద భక్తులకు ఇబ్బందులు కలగకుండా సరి పడా సిబ్బందిని ఉంచాలని కోరుతున్నారు. జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు జి. మధు సూదన్‌రెడ్డి కురుమూర్తిస్వామిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు.

ర్యాగింగ్‌కు పాల్పడితే కఠిన చర్యలు

సమావేశంలో మాట్లాడుతున్న షీ టీం ఇన్‌చార్జి విజయలక్ష్మి ఎఎస్ఐ

నాగర్‌కర్నూల్ ప్రతినిది, సెప్టెంబర్ 14 ప్రభాతవార్త: ర్యాగింగ్‌కు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని షీ టీం ఇన్‌చార్జి విజయలక్ష్మి ఎఎస్ఐ అన్నారు. జిల్లా ఎస్పీ కె.మనోహర్ ఆదేశాల మేరకు నాగర్‌కర్నూల్ జిల్లా పాలెంలోని శ్రీ వెంకటేశ్వర జూనియర్ మరియు డిగ్రీ కళాశాలలో షీ టీం ఇన్‌చార్జి విజయలక్ష్మి ఏఎస్ఐ ఆధ్వ ర్యంలో షీటీం పోలీసులు విద్యార్థులకు ఈవ్‌టీజింగ్, ర్యాగింగ్, అమ్మాయిలను వేధింపులు, చదువులపై శ్రద్ద, గోల్డ్ సెట్టింగ్, సెల్‌ఫోన్ వినియోగం వల్ల ఏర్పడే అనర్థాలు మొదలగు విషయాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎఎస్ఐ మాట్లాడుతూ విద్యార్థినులపై కళాశాలలో ర్యాగింగ్‌కు పాల్ప డితే చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కళాశాలలో, బస్ స్టాప్‌లలో నిర్మానుష్య ప్రాంతాల్లో అమ్మాయిలను ఎవరైన వేధింపులకు గురి చేస్తే వెంటనే జిల్లా షీ టీం పోలీస్ హెల్ప్‌లైన్ నెంబరు 8712657676 లేదా డయల్ 100కు కాల్ చేసి సమాచారమివ్వాలన్నారు. కార్యక్రమంలో డిగ్రీ కళా శాల ప్రిన్సిపాల్ విద్యరాణి, జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ ఆనంద్‌గౌడ్, విద్యా ర్థినులు, షీటీం సిబ్బంది, హెడ్ కానిస్టేబుల్ వెంకట్‌నాయక్ పాల్గొన్నారు.

సొంత గూటికే చొక్కంపేట ఉపసర్పంచ్

● చించోడు అభిమన్యురెడ్డి సమక్షంలో పార్టీలో చేరిన ఉపసర్పంచ్ నీలమ్మ

చించోడ్ అభిమన్యురెడ్డి సమక్షంలో పార్టీలో చేరుతున్న ఉపసర్పంచ్ నీలమ్మ

మహబూబ్‌నగర్ బ్యూరో, సెప్టెంబరు 14 ప్రభాతవార్త: మహబూబ్‌నగర్ జిల్లా రాజాపూర్ మండలం చొక్కంపేట గ్రామానికి చెందిన ఉప సర్పంచ్ బోయ నీల మ్మ సొంతగూటికి చేరారు. గతంలో కాంగ్రెస్ పార్టీలో చేరిన ఆమె కొద్ది రోజు ల్లోనే పార్టీలో ఇమడలేక కాంగ్రెస్‌ను వీడారు.కాంగ్రెస్ పారీట విధానాలు నచ్చక పార్టీని వీడుతున్నట్లు ఆమె చెప్పారు. జడ్చర్ల ఎమ్మెల్యే డా.సి లక్ష్మారెడ్డి నాయ కత్వంలో గ్రామాన్ని అభివృద్ధి చేసుకోవడానికి బిఆర్ఎస్ పార్టీ యువనేత చించోడ్ అభిమన్యురెడ్డి సమక్షంలో గ్రామసర్పంచ్ మంచాల కృష్ణయ్య ఆధ్వర్యంలో తిరిగి బిఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా చించోడ్ అభిమన్యురెడ్డి మాట్లా డుతూ కష్టపడి పనిచేసిన ప్రతి ఒక్కరికి పార్టీలో గుర్తింపు ఉంటుందని పార్టీ బలోపేతానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ ఉపాధ్యక్షుడు అజీమ్, వార్డు మెంబర్ మంచాల జ్యోతి, మంచాల నరసింహులు, మంచాల మల్లేష్, శాంతయ్య పాల్గొన్నారు.

ఉపాధ్యాయులకు మధ్యంతర భృతి ప్రకటించాలి

సభ్యత్వ నమోదు చేయిస్తున్న దృశ్యం

ఉట్కూర్, సెప్టెంబరు14 ప్రభాతవార్త: పిఆర్‌టియు ఉపాధ్యాయ సంఘం ఉట్కూర్ మండల శాఖ ఆధ్వర్యంలో గురువారం మండలంలోని మొగ్దుంపూర్, ఏర్గట్‌పల్లి, నిడుగుర్తి గ్రామ పాఠశాలలో సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వ హించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా గౌరవ అధ్యక్షులు లక్ష్మారెడ్డి మాట్లా డుతూ ఉపాధ్యాయుల న్యాయమైన హక్కుల కోసం ఉపాధ్యాయులకు నీడలా వెంటనే ఉండి సమస్యల పరిష్కారం కోసం చిత్తశుద్ధితో పనిచేసే సంఘం పిఆర్ టియు సంఘం ప్రభుత్వానికి ఎప్పటికప్పుడు ఉపాధ్యాయుల సమస్యలను తెలి యజేస్తూ పరిష్కార ఫలాలను ఉపాధ్యాయులకు అందిస్తున్న సంఘం నాటికైనా, నేటికైనా ఒక పిఆర్‌టియు సంఘం మాత్రమే అన్నారు. కార్యక్రమంలో మండల అధ్యక్షులు కెశ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి భాస్కర్, శేఖర్‌రెడ్డి, వెంకటప్ప, సలాం, లియాఖత్ పాల్గొన్నారు.

నిడుగుర్తిలో ఘనంగా హిందీ దివస్

ఉట్కూర్, సెప్టెంబరు 14 ప్రభాతవార్త: జాతీయ హిందీ భాషా దినోత్సవాన్ని పురస్కరించుకుని ఎంపియుపిఎస్ నిడుగుర్తి పాఠశాలలో ఘనంగా నిర్వహిం చడం జరిగింది. ఈ సందర్భంగా విద్యార్థినిలు దేశంలోని వివిధ ప్రాంతాల్లో నివ సించే ప్రజలు ధరించే వేషధారణలో రావడం అక్కడ ప్రజలు మాట్లాడే భాషలో సంభాషించడం ప్రత్యేక ఆకర్షణగా నిలవడం జరిగింది. అలాగే హిందీ భాష ప్రాముఖ్యం తెలిసేలా ప్రత్యేక నృత్యంతో ఆకట్టుకోవడం జరిగింది. ఈ కార్య క్రమం ఉద్దేశించి హిందీ భష ఉపాధ్యాయురాలు సునిత మాట్లాడుతూ మనదేశం ప్రత్యేకత భిన్నత్వంలో ఏకత్వం ఇక్కడ దేశంలోని అనేక రాష్ట్రాల్లో, దేశాల్లో వివిధ ఆచార వ్యవహారాలు ఉన్నప్పటికి దేశం అంతటిని ఏకం చేసే ఉద్దేశంతో దేశంలో అత్యధిక మంది మాట్లాడే హిందీని జాతీయ భాషగా గుర్తించడం జరిగిం దని అన్నారు.కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు లక్ష్మారెడ్డి, ఉపాధ్యా యులు పద్మ, సునిత, వెంకటప్ప, సుజాత, సలాం, లియాఖత్ పాల్గొన్నారు.

హిందీ దివస్‌ను నిర్వహిస్తున్న దృశ్యం

బీసీలకు లక్ష సహాయం దేశానికే ఆదర్శం

- నాగర్‌కర్నూల్ ఎమ్మెల్యే మర్రి జనార్ధన్‌రెడ్డి

నాగర్‌కర్నూల్ ప్రతినిధి, సెప్టెంబర్ 14 ప్రభాతవార్త: కుల వృత్తులు రోజు రోజుకు అంతరించి పోతున్నాయని, ముఖ్యమంత్రి కేసీఆర్ కులవృత్తుల వారిని ఆదుకుంటున్నారని నాగర్‌కర్నూల్ ఎమ్మెల్యే మర్రి జనార్ధన్‌రెడ్డి అన్నారు. నాగర్‌కర్నూల్ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో నాగర్‌కర్నూల్ నియోజకవర్గంలోని వివిధ గ్రామాలకు చెందిన 300 మంది లబ్ధిదారులకు గురువారం ఎమ్మెల్యే మర్రి జనార్ధన్‌రెడ్డి లబ్ధిదారులకు రూ.3కోట్ల బీసీ బంధు చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మర్రి జనా ర్ధన్‌రెడ్డి మాట్లాడుతూ రకరకాల కులవృత్తుల వారు అనేక ఇబ్బందులు పడుతున్నారని, ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని వారికి తెలంగాణ ప్రభు త్వం చేయూతనిస్తుందన్నారు. బీసీల కోసం ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రవేశ పెట్టిన బీసీబంధు దేశానికే ఆదర్శనీయమన్నారు.రజకులు, నాయి బ్రాహ్మ ణ వాళ్లకు ఉచిత విద్యుత్

బీసీ బంధు లబ్ధిదారులతో ఎమ్మెల్యే మర్రి జనార్ధన్‌రెడ్డి

సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే మర్రి జనార్ధన్‌రెడ్డి

అందిస్తున్నామన్నారు. సీఎం కేసీఆర్ కుల వృత్తులను ఆదుకుంటున్నారని, తెలంగాణ రాక ముందు 400 జూనియర్ కళాశాలలు ఉంటే, తెలంగాణ వచ్చాక 1300లకు పెంచామన్నారు. గత పాలకులకు రాని ఆలోచన,గత పాలకులు చేయని సంక్షేమం తెలంగాణలో అమలు చేస్తున్న ఏకైక ముఖ్యమంత్రి కేసీఆర్ అని గుర్తు చేశారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల్లో ఎవరైన చేతివాటం ప్రదర్శి స్తే వారిపై పీడీయాక్ట్ అమలు చేస్తామని ఆయన హెచ్చరించారు. బీసీ బంధు నిరంతర ప్రక్రియన్నారు. కార్యక్రమంలో డీసీసీబీ డైరెక్టర్ జక్క రఘునందన్‌రెడ్డి, జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ అధికారి శ్రీధర్‌జీ, మార్కెట్ కమిటీ చైర్మన్ కిరణ్, కుర్మయ్య, గ్రంథాలయ చైర్మన్ హన్మంత్‌రావు, నాగర్‌కర్నూల్ మున్సిపల్ చైర్మన్ కల్పన భాస్కర్‌గౌడ్, మున్సిపల్ కమిషనర్ యాదయ్య, ఎంపీపీ నర్సింహారెడ్డి, జెడ్పీటీసీ శ్రీశైలం,తెల్కపల్లి ఎంపీపీకొమ్ము మధు,ఆయా మండలాల ప్రజా ప్రతి

అధికారులా.. బీఆర్ఎస్ కార్యకర్తలా..?

-పార్టీ సమావేశాలకు అధికారుల ఆహ్వానమేళా..!

-డీసీసీ జిల్లా అధ్యక్షులు, అచ్చంపేట చిక్కుడు వంశీకృష్ణ

అచ్చంపేట, సెప్టెంబర్ 14 ప్రభాతవార్త: జిల్లాలో నిర్వహిస్తున్న బహిరంగ సభలకు క్రింది స్థాయి అధికారులను తరలించాలని మండల స్థాయి అధికా రులతో సమావేశాలు నిర్వహించడమేమిటని డీసీసీ జిల్లా అధ్యక్షులు, అచ్చంపేట చిక్కుడు వంశీకృష్ణ ప్రశ్నించారు. అధికారులు, ప్రజల సమస్య లను పరిష్కరించడానికి ఉద్యోగాలు చేస్తున్నారా, బీఆర్ఎస్‌పార్టీ కార్య కర్తల్లా పనిచేసి పార్టీ అభివృద్ధి కోసం పనిచేస్తున్నారని ఆయన ఎద్దేవా చేశారు. ఈ నెల 16న పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల ప్రారంభోత్స వం సందర్భంగా నిర్వహించనున్న బహిరంగ సభకు ఫీల్డ్ అసిస్టెంట్లు, పంచాయతీ కార్యదర్శులు, ఎంపీడీఓలు, పార్టీ కార్యక్రమాలకు ఉపయో గించడం సిగ్గుచేటుకరమని ఆయన దుయ్యబట్టారు. ప్రభుత్వాధికారులను పార్టీ సమావేశాలకు ఆహ్వానించి సమావేశాలను విజయవంతం చేయాలని ఒత్తిళ్లు తీసుకొని రావడం ప్రజాస్వామ్యమా అని ఆయన ప్రశ్నించారు. అధికారులపై బలవంతమైన ఒత్తిళ్లు చేస్తూ వైర్‌లెస్ సందేశాలిస్తూ బహి రంగ సభ విజయవంతం కావడానికి అధికారులను ఉపయోగించడం హేయమైన చర్య అని, ఈ విషయంపై జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేశామని

మాట్లాడుతున్న డీసీసీ జిల్లా అధ్యక్షులు, అచ్చంపేట చిక్కుడు వంశీకృష్ణ

వంశీకృష్ణ తెలిపారు. జిల్లా పంచాయతీ అధికారితో ఫోన్‌లో మాట్లాడుతూ బహిరంగ సభలకు క్రింది స్థాయి అధికారులను తరలించడమేమిటని ప్రశ్నించారు. ప్రభుత్వ ఉద్యోగులను పార్టీ అవసరాల కోసం వారి సేవలను ఉపయోగించుకోవడానికి, ప్రభుత్వం అధికార దుర్వినియోగానికి పాల్పడు తున్న విషయాన్ని టీపీసీసీ అధ్యక్షులు రేవంత్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లడం జరిగిందన్నారు.

జూపల్లి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరిన బిఆర్ఎస్ నాయకులు

వీపనగండ్ల,సెప్టెంబర్ 14,ప్రభాతవార్త: వీపనగండ్ల మండల కేంద్రానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు,వార్డ్ మెంబర్ లు,ట్రాక్టర్ డ్రైవ ర్స యూనియన్ సభ్యులతో సహా బిఆర్ఎస్ పార్టీకి చెందిన 50 మంది నాయకులు గురువారం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు,మాజీ మంత్రి జూపల్లి కృష్ణారావు సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు.బిఆర్ఎస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు వైఎస్ వెంకటయ్య,మాజీ వార్డ్ మెంబర్ బత్తుల యాద య్య,వార్డ్ మెండర్ చికెన్ వెంకటయ్య,గ్రామ ట్రాక్టర్ డ్రైవర్స్ యూనియన్ సభ్యులతో సహా 50 మంది బిఆర్ఎస్ ముఖ్య నాయకులు గురువారం బిఆర్ఎస్ పార్టీ కి రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీలో చేరారు.ఈ సంద ర్భంగా వారు మాట్లాడుతూ గత ఎన్నికల్లో అందరం భిరం హర్షవర్ధన్ రెడ్డిని గెలిపించామని,కానీ వారు ఆశించిన స్థాయిలో అభివృద్ధి చేయక

కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న జూపల్లి కృష్ణారావు

జూపల్లి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరిన బిఆర్ఎస్ నాయకులు,కార్యకర్తలు

పోగా గ్రామాలలో ప్రజల పై అక్రమ కేసుల నమోదు చేయిస్తూ,ప్రశ్నించే వారి పై వేధింపులకు పాల్పడుతూ ప్రజా వ్యతిరేక పాలన చేస్తున్నాం ని,అందుకే మళ్ళా కొల్లాపూర్ లో జూపల్లి ని గెలిపించుకోవాలని లక్ష్యంతో కాంగ్రెస్ పార్టీలో చేరామని వారు తెలిపారు. జూపల్లి కృష్ణారావు మంత్రి గ ఉన్నప్పుడు సీసీ రోడ్లు,ప్రభుత్వ జూనియర్ కళాశాల,ప్రభుత్వ ఆసుపత్రి లాంటి ఎన్నో పనులతో మా గ్రామాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేశారని వారు అన్నారు.ఈ కార్యక్రమంలో వీపనగండ్ల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గోదల బీరయ్య యాదవ్,మాజీ రైతు బంధు సమితి సమ న్వయ అధ్యక్షుడు ఎత్తం కృష్ణయ్య కాంగ్రెస్ కిసాన్ సెల్ అధ్యక్షుడు వెంకటరెడ్డి,ఆంజనేయులు,ముంతటి గొప్పి,ఎల్లయ్య,డిజె శివ,నారాయణ, పాము పెంటయ్య,మీసాల కురుమయ్య,ఎత్తుం వెంకటేష్, ప్రజాప్రతి నిధులు,మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు,యువజన కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలి

సిఐటియు ఆధ్వర్యంలో అంగన్‌వాడిల భారీ ప్రదర్శన ర్యాలీ

మహబూబ్‌నగర్ బ్యూరో, సెప్టెంబరు14 ప్రభాతవార్త: తెలంగాణ అంగన్‌వాడి ఉద్యోగుల సమ్మె సిఐటియు ఆధ్వర్యంలో స్థానిక జడ్చర్ల ఎంపిడిఓ కార్యాలయం ఎదుట కొనసాగుతున్నది. ఈ మేరకు గురు వారం ఐదు మండలాల అంగన్‌వాడి టీచర్లు, సహా యకులు పెద్ద ఎత్తున జడ్చర్లకు చేరుకుని స్థానిక ఎంపిడిఓ కార్యా లయం నుండి భారీ ప్రదర్శన ర్యాలీ చేస్తూ సిడిపిఓ కార్యాలయం ముట్టడించారు. ఈ సందర్భంగా రైతు సంఘం రాష్ట్ర నాయకులు ఎ. రాములు, సిఐటియు రాష్ట్ర నాయకులు కిల్లె గోపాల్, సిఐటియు జిల్లా కార్యదర్శి తెలు గు సత్తయ్య, సిఐటియు జిల్లా అధ్యక్షుడు దీప్లానాయక్‌లు మాట్లా డుతూ గత నాలుగు రోజుల నుండి సమ్మె చేస్తున్న అధికారులకు గాని ప్రభుత్వానికి గాని చీమ కుట్టినట్లు లేదని అంగన్‌వాడి సెంటర్ల తళాలు పగులగొట్టి భయ భ్రాంతులకు గురిచేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అది విధంగా అంగన్‌వాడి సంస్థను నీరుగారిచే విధంగా బడ్జెట్‌లో తక్కు వ నిధులు కేటాయించి ఈ శిశు సంక్షేమ శాఖను ప్రైవేట్ వ్యక్తులకు అప్పజెప్పాలనే ఉద్దేశంతోనే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మొండిగా వ్యవహరిస్తున్నాయని ప్రభుత్వ అధికారుల వేదింపులు ఆపాలని కోరారు. అంగన్‌వాడి టీచర్లకు రిటైర్మెంట్ బెనిఫిట్స్ 10 లక్షల రూపాయలు ఇవ్వాలని ఆయాలకు 5 లక్షల రూపాయలు ఇవ్వాలని ప్రభుత్వఉద్యోగ భద్రత కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో జగన్, కృష్ణయ్య, ప్రభవతి, రాజ్యలక్ష్మి, మహేశ్వరి, కవిత, మైముదా, పద్మ, లక్ష్మి,తిరుపత్మ, రాణి, మంజుల పాల్గొన్నారు.

అక్రమ అరెస్టును నిరసిస్తూ బిజెపి రాస్తారోకో

చిన్నచింతకుంట, సెప్టెంబరు14 ప్రభాతవార్త: ప్రభుత్వ అనుమతితో నిరుద్యోగ సమస్యలపై ఉపవాస దీక్ష చేపట్టిన బిజెపి రాష్ట్ర అధ్యక్షులు, కేంద్రమంత్రి జి.కిషన్‌రెడ్డిని అక్రమంగా అరెస్టు చేయడాన్ని నిరసిస్తూ బిజెపి రాష్ట్ర కమిటి పిలుపులో భాగంగా బుధవారం మండల కేంద్రంలోని బస్టాండ్ కూడలిలో బిజెపి మండల శాఖ ఆధ్వర్యంలో రాస్తారోకో చేపట్టారు. ఈ సందర్భంగా బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి నంబిరాజు మాట్లాడుతూ నిరు ద్యోగ సమస్యలపై పోరాడుతున్న బిజెపి నాయకులను అక్రమంగా అరెస్టు చేయడం బిఆర్ఎస్ పిరికిపంద చర్యని ఆయన దుయ్య బట్టారు. ఎన్నికలప్పుడు నిరుద్యోగులకు భృతి అందిస్తామని ఇచ్చిన హామీ నెరవేర్చలేదని, ఇప్పటికి అర్హులైన నిరుద్యోగులకు ఒక ఉద్యోగమైన ఇచ్చారా అని ప్రశ్నించారు. బూటక హామీలతో ప్రజలను మభ్యపెడుతున్న కెసిఆర్ ప్రభుత్వాన్ని తరిమికొడ తామని ఆయన పిలుపునిచ్చారు. కార్యక్రమంలో అసెంబ్లీ కన్వీనర్ కురువ రమేష్, మండల అధ్యక్షుడు దశరథ్, జిల్లా నాయకులు రాములు, ఎర్ర వెంకటన్న, చంద్రుడు, మండల ప్రధాన కార్యదర్శి నరేష్, నరెందర్, నాయకులు బాలు, కృష్ణారెడ్డి, మహెందర్, రాజేష్, కురుమూర్తి, ఆవుల రాజు, రవి, వికాస్, నరసింహ, బాలచందర్, శ్రీగురు, రాజు, సరోజిరెడ్డి, శివ, శంకర్, శివాజీ, మల్లికార్జున్, భాస్కర్‌రెడ్డి, దేవన్న, బాలస్వామి, చంద్రి పాల్గొన్నారు.

ఐక్యంగా ముందుకు సాగుదాం!

-గౌడ సంక్షేమ సంఘం తాలూకా ఉపాధ్యక్షులు తిర్మన్‌దాస్ నాగరాజుగౌడ్

ఆలయానికి విరాళలు అందజేస్తున్న దృశ్యం

వెల్దండ, సెప్టెంబర్ 14 ప్రభాతవార్త: గౌడ కులస్థుల ఐక్యంగా ముందుకు సాగాదామని గౌడ సంక్షేమ సంఘం తాలూకా ఉపాధ్యక్షులు తిర్మన్‌దాస్ నాగరాజుగౌడ్ పిలుపునిచ్చారు. మండల పరిధిలోని కొట్ర గ్రామంలో గురువారం గౌడ సంఘం సమావేశాన్ని నిర్వహించారు. గౌడలు ఎదుర్కొంటున్న సమస్యలు, కంఠమహేశ్వర స్వామి ఆలయ నిర్మాణంతో పాటు తదితర అంశాలపై చర్చించారు. ఆలయ నిర్మాణం కోసం విరాళాలు ప్రకటించి అందించారు. ఈ సందర్భంగా నాగరాజుగౌడ్ మాట్లాడుతూ గౌడ సంఘం సభ్యులు ఐక్యంగాఉండి సమస్యలను పరిష్కరించుకుందామన్నారు. ఆలయాభివృద్ధికి ప్రతి ఒక్కరు తోడ్పాటునందించాలన్నారు. కార్యక్రమంలో గ్రామ గౌడ సంఘం అధ్యక్షులు అల్లాజీగౌడ్, యూత్ అధ్యక్షులు శేఖర్‌గౌడ్, సభ్యులు వెంకటయ్యగౌడ్, సాయిలుగౌడ్, పెంటయ్యగౌడ్, మల్లేష్‌గౌడ్, నాగేశ్వర్‌గౌడ్, శ్రీనుగౌడ్, నర్సింహ్మగౌడ్, చందుగౌడ్, కుర్మయ్యగౌడ్, వెంకటయ్యగౌడ్, లక్ష్మమ్మతో పాటు తదితరులు ఉన్నారు.

సత్యాగ్రహ దీక్షకు మద్దతు తెలిపిన బిజెపి రాష్ట్ర నాయకులు

నారాయణపేటప్రతినిధి, సెప్టెంబరు14 ప్రభాతవార్త: నారాయణపేట, కొడం గల్ ఎత్తిపోతల పథకం చేపట్టాలని డిమాండ్ చేస్తూ గురువారం ఉట్కూర్ మండలంలోని బిజ్వార్ గ్రామంలో జిల్లా జలసాధన సమితి కన్వీనర్ కెంచె శ్రీనివాస్, కో కన్వీనర్ హెచ్. నర్సింహ ఆధ్వర్యంలో ఒకరోజు సత్యాగ్రహ దీక్ష చేపట్టడం జరిగింది. జిఓ 69 అమలు చేసి వెంటనే ఎత్తిపోతల పథకం చేపట్టి జిల్లా రైతాంగానికి సాగునీరు ఇవ్వాలని కార్యక్రమాన్ని ఉద్దేశించి బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బి. కొండయ్య, మాజీ ఎంపిపి డిమాండ్ చేశారు.ఆతరువాత నిమ్మరసం ఇచ్చి దీక్షను విరమింపజేశారు. కార్యక్రమం లో జలసాధన సమితి సభ్యులు, బిజెపి జిల్లా నాయకులు కల్లూరి నాగప్ప, విజయన్‌గౌడ్, కృష్ణయ్యగౌడ్,మహేష్‌గౌడ్, బిజెవైఎం జిల్లా నాయకలు మంజునాథ్,రాజాగౌడ్, జక్లేర్ చంద్రకాంత్,అచలపక్షం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

సత్యాగ్రహ దీక్షకు మద్దతు తెలిపిన కొండయ్య

కాంగ్రెస్ పార్టీ మైనార్టీ సెల్ అధ్యక్షులుగా హమీద్

వెల్దండ, సెప్టెంబర్ 14 ప్రభాతవార్త: మండల కాంగ్రెస్ పార్టీ మైనార్టీ సెల్ నూతన అధ్యక్షులుగా వెల్దండ మండల కేంద్రానికి చెందిన పార్టీ సీనియర్ నాయకులు హామీద్‌ను నియమిస్తూ ఉమ్మడి జిల్లా మైనార్టీ విభాగం ఇన్‌చార్జి జహీర్ అక్తర్ ఉత్తర్వులను జారీ చేశారు. ఈ సందర్భంగా హామీద్ మాట్లా డుతూ కాంగ్రెస్ పార్టీ అధికారమే లక్ష్యంగా పనిచేస్తానని, మైనార్టీ సంక్షేమం కోసం పనిచేస్తున్న ఆశయాల సాధన కోసం కృషి చేస్తానన్నారు. మైనార్టీ సెల్ అధ్యక్ష పదవికి సహకరించిన సీడబ్ల్యూసీ ప్రత్యేక ఆహ్వానితులు, మాజీ ఎమ్మె ల్యే చల్లా వంశీచంద్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు వంశీకృష్ణలకు ప్రత్యే క కృతజ్ఞతలు తెలిపారు.

బాధితురాలికి ఆర్థిక సాయం అందజేత

వెల్దండ, సెప్టెంబర్ 14 ప్రభాతవార్త: మండలంలోని నగర గడ్డతాండకు చెందిన కొర్ర జీజాబాయి గత కొన్ని రోజులుగా కిడ్నీ వ్యాధితో బాధపడు తున్నది. ఇట్టి విషయాన్ని గ్రామస్తులు కాంగ్రెస్ పార్టీ నాయకులు, ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లడంతో స్పందిం చిన ఆయన తక్షణ సహాయంగా రూ.5వేల ఆర్థిక సహాయాన్ని దశరథ్ నాయక్,లాలునాయక్‌ల ద్వారా అందించారు. కార్యక్రమంలో అంజ్యానాయక్, లక్ష్మన్,బిక్కు,గోపి, భాస్కర్,రమేష్, వినోద్, చంద్రు, జానుతో పాటు తదితరులు ఉన్నారు.

సకాలంలో పనులు పూర్తి చేయండి

అభివృద్ధి పనులను పరిశీలిస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్

అలంపూర్, సెప్టెంబరు 14 ప్రభాతవార్త: వడ్డేపల్లి మున్సిపల్ చైర్‌పర్సన్ ఆర్ఎస్ కరుణసూరి మున్సిపాలిటీ పరిధిలోని వివిధ వార్డుల్లో జరుగుతున్న అభివృద్ధి పనులను పరిశీలించారు. డ్రైనేజీ నిర్మాణాలను నాణ్యత ప్రమాణాలతో త్వరితగతిన పూర్తి చేయాలని కాంట్రాక్టర్‌లను ఆదేశించారు.

శ్రీశ్రీ పాగుంట వెంకన్నస్వామిని దర్శించుకున్న గద్వాల ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి

కెటిదొడ్డి, సెప్టెంబరు 14 ప్రభాతవార్త: మండల పరిధిలోని వెంకటాపురం గ్రామంలో కొండపై వెలసిన శ్రీశ్రీశ్రీ పాగుంట వెంకన్నస్వామి దేవాలయాన్ని గురువారం తొలి ఏకాదశి సందర్భంగా స్వాగతం పలికి దేవాలయంలో అర్చ కుల చేత అర్చనలు చేయించి శాలువాతో సన్మానం చేసి తీర్థప్రసాదాలు అంద జేశారు.కార్యక్రమంలో గ్రామసర్పంచ్ ఆంజేయులు, కమిటి సభ్యులు శేషిరెడ్డి, తిమ్మారెడ్డి, గోపి, కెటిదొడ్డి, మండల పోలీస్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

కార్యకర్త కుటుంబానికి అండగా ఉంటాం!

ఆర్థిక సహాయం అందజేస్తున్న దృశ్యం

వెల్దండ, సెప్టెంబర్ 14 ప్రభాతవార్త: మండలంలోని చెర్కూర్ గ్రామానికి చెందిన చెర్కూర్ యాదయ్య ఇటీవల మృతి చెందారు. మృతుని కుటుంబాన్ని బీఆర్ఎస్ పార్టీ నాయకులు ధ్యాప ఆనంద్‌రెడ్డి పరామర్శించి రూ.5వేల ఆర్థిక సహాయాన్ని అందించారు. ఈ సందర్భంగా ధ్యాప ఆనంద్‌రెడ్డి మాట్లాడుతూ మృతుడి కుటుంబానికి ఎల్లవేళలా అండగా ఉంటామన్నారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ నర్సింహ్మ ముదిరాజ్, మాజీ ఎంపీటీసీ భీమయ్యగౌడ్, వార్డు సభ్యులు రాజు, యాదయ్యతో పాటు తదితరులు ఉన్నారు.

బిజెపి అధ్యక్షుడు కిషన్‌రెడ్డి అక్రమ అరెస్ట్‌ను ఖండించిన బిజెపి నాయకులు

ఖిల్లాఘనాపురం,సెప్టెంబర్ 14,ప్రభాతవార్త:ఖిల్లా ఘనపురం మండల కేం ద్రంలోని స్థానిక బస్టాండ్ ఆవరణలో బీజేపీ మండల అధ్యక్షుడు నవీన్ రెడ్డి ఆధ్వర్యంలో తెలంగాణ బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు కిషన్

ప్రశాంత వాతావరణంలో పండగలు చేసుకోవాలి

మాట్లాడుతున్న నారాయణపేట జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష

నారాయణపేట ప్రతినిధి, సెప్టెంబరు 14 ప్రభాతవార్త : రాబోయే వినాయక చవితి పండగను అలాగే మిలాద్ ఉన్ నబి పండగలను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని కలెక్టరేట్ సమావేశ మందిరంలో పీస్ కమిటి సభ్యులతో నిర్వహించిన సమావేశంలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష కోరారు. శాంతియుతంగా పండగను నిర్వహించి గంగా, జమున తహసిబ్‌ని పునరుద్ఘాటించాలని అన్నారు. ప్రతి మండపాలలో నిర్వాహకులు ఖచ్చితంగా పోలీసులు నిర్ణయించిన నియమాలను ఖచ్చితంగా పాటించాలని అలాగే ముఖ్యంగా గణేష్ మండపంలో నిర్వాహకులు విద్యుత్ దీపాలు, ప్రమిదలు మొదలైన వాటిని అస్తమానం పరీక్షిస్తూ ఉండాలని, ఎలాంటి ప్రమాదాలకు తావు లేకుండా చూసుకోవాలని కోరారు. ప్రతి మండప నిర్వాహకులు రిజిస్ట్రేషన్ చేసుకోవాలని జిల్లా ఎస్పీ వెంకటేశ్వర్లు కోరారు. ఎప్పటికప్పుడు సిసి కెమెరాల ద్వారా పర్యవేక్షించడం జరుగుతుందని ఎలాంటి సంఘటనలు జరగకుండా పోలీస్ పికెటింగ్ నిర్వహించడం జరుగుతుందన్నారు. సమావేశంలోఅదనపు కలెక్టర్లు మయాంక్ మిత్తల్, అశోక్, డీఎస్పీ సత్యనారాయణ, వెంకటేశ్వర్‌రావు, సిఐ శ్రీకాంత్‌రెడ్డి, రెడ్‌క్రాస్ సభ్యులు సుదర్శన్‌రెడ్డి, మతపెద్దలు, ఆయాకమిటీల సభ్యులు ఉత్సవ కమిటి సభ్యులు పాల్గొన్నారు.

జాతీయ సమైక్యత పతాకావిష్కరణ ఏర్పాట్ల పరిశీలన

జాతీయ సమైక్యత పతాకావిష్కరణ ఏర్పాట్లు పరిశీలిస్తున్న గద్వాల జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి

గద్వాల ప్రతినిధి, సెప్టెంబరు 14 ప్రభాతవార్త : జిల్లాలో ఈనెల 17న జరిగే జాతీయ సమైక్యత పతాకావిష్కరణ కార్యక్రమ ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి గురువారం పరిశీలించారు. జాతీయ సమైక్యత వేడుకలు ఘనంగా నిర్వహించేందుకు జిల్లా నూతన సమీకృత కార్యాలయ ఆవరణలో ఏర్పాట్లను జిల్లా అధికారులతో కలిసి పరిశీలించారు. 17వ తేదీన ఉదయం 9. గం.లకు ఐడిఓసి కార్యాలయ ఆవరణలో పతాకావిష్కరణ కార్యక్రమం ఉంటుందని, జిల్లాకు టి. పద్మారావు, డిప్యూటి స్పీకర్ ముఖ్య అతిథిగా వస్తున్నారని ఇంతకు ముందు చేసిన విధంగానే డయాస్, మైక్, విఐపి గ్యాలరీ, సీటింగ్, త్రాగునీరు, స్నాక్స్, సాంస్కృతిక కార్యక్రమాలు, జాతీయ సమైక్యత దినోత్సవ నిర్వహణకు అన్ని ఏర్పాట్లుచేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. కలెక్టర్‌తో పాటు అదనపు కలెక్టర్ చీర్ల శ్రీనివాస్, ఈఈ ప్రగతి, డిఎస్ఓ రేవతి, ఏఓ బద్రప్ప సంబంధిత అధికారులు ఉన్నారు.

జాతీయ సమైక్యత దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించాలి: జిల్లా కలెక్టర్

సమావేశంలో మాట్లాడుతున్న నాగర్‌కర్నూల్ జిల్లా కలెక్టర్ పి.ఉదయ్‌కుమార్

నాగర్‌కర్నూల్ ప్రతినిధి, సెప్టెంబర్ 14 ప్రభాతవార్త: సెప్టెంబర్ 17న నాగర్‌కర్నూల్ జిల్లాలో తెలంగాణ జాతీయ సమైక్యత దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ పి.ఉదయ్‌కుమార్ అధికారులను ఆదేశించారు. గురువారం సాయంత్రం కలెక్టరేట్ ప్రజావాణి హాల్‌లో తెలంగాణ జాతీయ సమైక్యత దినోత్సవ ఏర్పాట్లపై సమీక్షా నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ తెలంగాణ జాతీయ సమైక్యత దినోత్సవాన్ని రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహిస్తుందని నాగర్‌కర్నూల్ జిల్లాలోని పోలీస్ పరేడ్ గ్రౌండ్‌లో ఉదయం 9 గంటలకు కార్యక్రమం ప్రారంభమవుతుందన్నారు. ఉదయం 9 గంటలకు ప్రభుత్వ విప్, అచ్చంపేట ఎమ్మెల్యే గువ్వల బాలరాజు ముఖ్య అతిథిగా హాజరై జాతీయ పతాకం ఆవిష్కరించి పోలీస్ వందనం స్వీకరిస్తానని తెలిపారు. కార్యక్రమ నిర్వహణకు ఆయా శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆదేశించారు. అదనపు కలెక్టర్ లోకల్ బాడీ కుమార్ దీపక్, అదనపు కలెక్టర్ రెవెన్యూ సీతారామారావు, జిల్లా అధికారులు తదితరులు ఉన్నారు.

సంక్షేమ పథకాల పేరిట ప్రజలను మోసం చేస్తున్న బీఆర్ఎస్ : మాజీ మంత్రి జూపల్లి

నాగర్‌కర్నూల్ ప్రతినిధి, సెప్టెంబర్14 ప్రభాతవార్త: సంక్షేమ పథకాల పేరిట ప్రజలను మోసం చేస్తూ తమ రాజకీయ పబ్బం గడుపుకునే బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యేలు, మంత్రులు తెలంగాణ ప్రజలకు బహిరంగ క్షమాపణ చెప్పాలని కొల్లాపూర్‌కాంగ్రెస్ నాయకులు, మాజీ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. గురువారం నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో డీసీసీ జిల్లా అధ్యక్షులు చిక్కుడు వంశీకృష్ణ అధ్యక్షతన ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో జూపల్లి కృష్ణారావు మాట్లాడుతూ గత 9 సంవత్సరాల బీఆర్ఎస్ పాలనలో సంక్షేమ పథకాల పేరిట ఓట్లను దండుంటున్నారే తప్పఏ ఒక్క సంక్షేమ పథకం సక్రమంగా అమలు చేయలేదని ఎద్దేవా చేశారు. అదే విధంగా కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా లక్షల కోట్ల ప్రజాధానాన్ని దుర్వినియోగం చేస్తూ, కాంట్రాక్టర్ల ద్వారా కమిషన్ దండుకున్నారన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రాజెక్టులకు వ్యతిరేకం కాదని, ప్రాజెక్టుల పేర్లు చెప్పుకొని అవినీతి చేస్తున్న నాయకులను వ్యతిరేకమన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్‌కు చిత్తశుద్ధి ఉంటే కొల్లాపూర్‌లో నిర్వహించే బహిరంగ సభలో చెప్పిన హామీలను నేరవేర్చనందుకు ప్రజలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ధనిక రాష్ట్రంగా ఉన్న తెలంగాణను నేడు అప్పుల తెలంగాణగా మార్చారని ఆయన మండిపడ్డారు. రాబోవు అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీకి తమ ఓటు ద్వారా బుద్ధి చెప్పాలని ప్రజలను కోరారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు నాగం శశిధర్‌రెడ్డి, కూచకుల్ల రాజేష్‌రెడ్డి, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

జాతీయ సమైక్యత దినోత్సవం ఏర్పాట్లపై సమీక్ష

నారాయణపేట ప్రతినిధి, సెప్టెంబరు 14 ప్రభాతవార్త : కలెక్టరేట్ ప్రజావాణి హాల్‌లో అదనపు కలెక్టర్ అశోక్‌కుమార్ జిల్లాస్థాయ అధికారులతో గురువారం ఉదయం తెలంగాణ జాతీయ సమైక్యత దినోత్సవం ఏర్పాట్లపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఆదివారం రోజు జిల్లా పరేడ్ గ్రౌండ్‌లో ఉదయం 9.30 గం.లకు రాష్ట్ర మహిళా కమిషన్ ఛైర్మన్ వాకిటి సునిత జాతీయ జెండాను ఆవిష్కరించడం జరుగుతుందని కార్యక్రమానికి జిల్లాలోని జిల్లా పరిషత్ ఛైర్మన్, ఎమ్మెల్యేలు, స్వాతంత్ర్య సమరయోధులు, ప్రజా ప్రతినిధులు, ప్రముఖులు తదితరులు హాజరు కానున్నట్లు తెలిపారు. అందుకు తగినఏర్పాట్లు పూర్తిచేయాలనిసంబంధిత అధికారులను ఆయన ఆదేశించారు. సమావేశంలో ఆర్డీఓ రామచందర్, డీఎస్పీ సత్యనారాయణ, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న అదనపు కలెక్టర్ అశోక్‌కుమార్

సరైన ఆధారాలతోనే ఓటర్ జాబితాలో మార్పులు చేర్పులు చేయాలి

● ఎలక్టరల్ రోల్ అబ్జర్వర్ భారతీ లక్పతీనాయక్ ● రాజకీయ పార్టీల ప్రజాప్రతినిధులు సరైన సమాచారాన్ని ఇచ్చి సహకరించాలి : వనపర్తి జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవర్

సమావేశంలో మాట్లాడుతున్న ఎలక్టరల్ రోల్ అబ్జర్వర్ భారతీ లక్పతీనాయక్

వనపర్తి ప్రతినిధి, సెప్టెంబర్ 14, ప్రభాతవార్త: ఓటరు జాబితాను వంద శాతం పారదర్శకంగా సిద్ధం చేయాలని జిల్లా ఎలక్టోరల్ రోల్ అబ్జర్వర్ భారతి లక్పతి నాయక్ అన్నారు. గురువారం ఆమె వనపర్తి జిల్లాలో పర్యటించారు. వనపర్తి సమీకృత కార్యాలయ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ తో కలిసి ఆమె తహసీల్దార్లు, రాజకీయ పార్టీల ప్రతినిధులు, అధికారులతో ఓటరు నమోదు ప్రక్రియపై సమీక్షించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, ఓటరు నమోదు నిరంతర ప్రక్రియ అని ప్రజాస్వామ్య వ్యవస్థలో ప్రజా ప్రతినిధులను ఎన్నుకోవడంలో కీలక పాత్ర పోషించేది ఓటు హక్కు మాత్రమే అన్నారు. 18 ఏండ్లు నిండిన ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు చేసుకునేలా అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. 2023 ఓటరు జాబితాను సిద్ధం చేయడానికి ఓటరు నమోదు, మార్పులు, చేర్పులకు ఎన్నికల సంఘం సూచించిన షెడ్యూల్ ప్రకారం అన్ని పక్కాగా నిర్వహించాలన్నారు. రాజకీయ పార్టీల ప్రతినిధులు బూత్‌లెవల్ ఏజెంట్లను నియమించి ఓటరు నమోదు 100 శాతం సక్రమంగా జరిగేలా భాగస్వాములు కావాలని జాబితాను విడుదల చేయాలని అన్నారు. ఒకేసారి ఇచ్చే బల్క్ అప్లికేషన్లను ఎట్టి పరిస్థితులలో అనుమతించకూడదని డూప్లికేట్ ఓటర్లను తొలగించాలని సూచించారు. ఓటర్ జాబితాలోని ఏదైనా పేరు తొలగింపుకు అవసరమైన రుజువు పత్రాలు తప్పకిసరిగాఉండాలని రిటర్నింగ్ అధికారి, సహాయ రిటర్నింగ్ అధికారులు క్షుణ్ణంగా పరిశీలించి నిర్ణయం తీసుకోవాలని ఆమె అన్నారు. స్థానిక రాజకీయ పార్టీల ప్రజా ప్రతినిధులు ఓటరు జాబితా లో చేర్పు మార్పుల పై సరైన సమాచారం ఇచ్చి అధికారులకు బిఆల్ఓ లకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ఎన్నికల కమిషర్ తన ప్రక్రియను అంతా పారదర్శకంగా ఉంచుతుందని జాగ్రత్తగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. జనాభా ప్రాతిపదికన ఓటరు నమోదులు అయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని చెప్పారు. కొత్త ఓటర్ల నమోదు ప్రక్రియ ఈ నెల 19న తేదీ వరకు మాత్రమే సమయం ఉన్నందున అర్హత ఉన్న వారు ఏ ఒక్కరూ మిగిలి పోకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. గుర్తించిన లోపాటు అన్నింటిని సరి చేసుకోవడానికి రిటర్నింగ్ అధికారిని సద్వినియోగం చేసుకోవాలని తప్పులు లేని ఓటర్ల జాబితా సిద్ధం చేయాలని అన్నారు. ఎన్నికల కమిషనర్ ఆధ్వర్యంలో పనిచేస్తున్న వారందరూ సెలవుల పై వెళ్తే అవకాశం లేదని అందుకు అనుమతించలేమని సూచించారు. ఆర్వో, ఏఈఆర్వోల స్థాయిలో పెండింగ్ లు లేకుండా చూసుకోవాలని అన్నారు. నియోజకవర్గం 128వ పోలింగ్ స్టేషన్ బిఎల్ఓ ఓటర్ల జాబితా చేర్పులు మార్పుల పై ఇప్పటివరకు తీసుకుంటున్న చర్యలు ఒకముందు తీసుకునే చర్యలు వివరించాలని సూచించారు. ఇందుకు సమాధానం ఇచ్చిన బి.ఎల్.ఓ జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఇంటింటికి సర్వే చేసి 18 సంవత్సరాలు నిండిన యువతను కొత్తగా వివాహమై వచ్చినా వారిని విద్యార్థులను ఎప్పటికప్పుడు కలుసుకొని సంబంధించిన ఫారంలు నమోదు జరిగే విధంగా చర్యలు తీసుకుంటున్నామని ఇతర ప్రాంతాలకు వెళ్లిన వారిని గుర్తించి ఫోన్ నంబర్ల ద్వారా వారిని సంప్రదిస్తున్నామని 128వ బూత్ అధికారి వివరించారు. స్పెషల్ సమ్మరీ రివిజన్ ప్రక్రియలో వనపర్తి జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్ ఇప్పటి వరకే చాలా కృషి చేశారని ఈ సమాధనం ద్వారా స్పష్టం అవుతుందని జిల్లా కలెక్టర్ ను బి.ఎల్.ఒను అబ్జర్వర్ అభినందించారు. పోలింగ్ స్టేషన్ లొకేషన్ పేరులో కొన్ని చోట్ల ఎస్సీ కాలనీగా మార్పులు చేయాల్సిన అవసరం ఉందని, బహుజన సమాజ పార్టీ నాయకులు కోరారు. పెబ్బేరు మండలం రంగాపురం గ్రామంలో మరణించిన 40 మంది ఓటర్లు ఉన్నారని వారిని తొలగించాలని గ్రామ ప్రతినిధి కొండారెడ్డి అన్నారు. ఉదయం 7 గంటల నుంచి 10 గంటల వరకు గ్రామాల్లో పౌరులు అందుబాటులో ఉంటారని ఆ సమయం లో విచారణలు చేయాలని కోరారు. ఓటరు నమోదులు పెంచడానికి తప్పనిసరిగా ఓటు వేయాలని లక్ష్యంతో జిల్లాలో పలు కార్యక్రమాలు చేపడుతున్నామని ఇప్పటికే ఐదు కిలోమీటర్ల పరుగు తో పాటు జిల్లా అధికారులకు అందరికీ బాధ్యతలు అప్పగించామన్నారు. స్వయం సహాయక బృందాలచే అవగాహన కల్పిస్తూ చైతన్య పరచటానికి రంగోలి వంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని ప్రతిభ కనపరిచిన వారికి ప్రోత్సాహకంగా ప్రథమ ద్వితీయ తృతీయ బహుమతులు ఇవ్వడానికి నిర్ణయించామన్నారు. బైక్: ర్యాలీ, ట్రేకింగ్ వంటి కార్యక్రమాలు చేపట్టాడానికి కార్యాచరణ రూపొందించామని అన్నారు. ఘనపురం మండలం మామిడి మాడ, మామిడి మాడ తాండ లలో ఒక పోలింగ్ స్టేషన్ నుంచి మరొక పోలింగ్ స్టేషన్కు ఓటర్లను మార్చె ప్రక్రియ ఫారం 8 ద్వారా చేస్తున్నామని వివరించారు. తమ పరిధిలో 18 సంవత్సరాలు పూర్తియిన ప్రతి ఒక్కరు ఓటరుగా నమోదు సంబంధితల పై ఉంచామని అన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ తిరుపతిరావు, ఆర్డిఓ, పద్మావతి నియోజకవర్గంలోని తాసిల్దారులు నాయక్ తహసిల్దారులు బిఎల్వోలు బిఎల్వోల సూపర్వైజర్లు సి సెక్షన్ సూపర్డెంట్ రమేష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ప్రాజెక్టులు పూర్తికానిదే ప్రారంభోత్సవాలా..?!

● ప్రజలను మోసం చేస్తున్న టిఆర్ఎస్ ప్రభుత్వం
● కాలువలు తీయందే ప్రాజెక్టులు ప్రారంభం ఎలా?
● నిర్వాసితులను గాలికి వదిలేసిన ప్రభుత్వం
● టిపిసిసి సభ్యులు చింతలపల్లి జగదీశ్వర్‌రావు

జగదీశ్వర్‌రావును హౌస్ అరెస్టు చేసిన దృశ్యం

కొల్లాపూర్, సెప్టెంబరు14 ప్రభాతవార్త: పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టు సందర్శనకు పిలుపునిచ్చిన కాంగ్రెస్ పార్టీ నాయకులు, టిపిసిసి సభ్యులు చింతలపల్లి జగదీశ్వర్‌రావును పోలీసులు అరెస్టు చేశారు. ఈనెల 16న రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు చేతుల మీదుగా ప్రారంభం కానున్న పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టు అసంపూర్తిగా ఉందని, 50 శాతం పనులు కూడా పూర్తి కాకుండానే ఎన్నికల హడావిడిలో ప్రాజెక్టు ప్రారంభోత్సవానికి సిద్ధపడిన రాష్ట్ర ముఖ్యమంత్రి పూర్తికాని ప్రాజెక్టును ఎలా ప్రారంభిస్తారని ప్రశ్నిస్తూ గురువారం కాంగ్రెస్ నాయకులు చింతలపల్లి జగదీశ్వర్‌రావు ఆధ్వర్యంలో పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకానికి కాంగ్రెస్ పార్టీ సందర్శన యాత్రకు పిలుపునివ్వగా గురువారం ఉదయం జగదీశ్వర్‌రావు తన స్వగృహంలో హౌస్ అరెస్టు చేశారు. అనంతరం ఆయనను తాండూరు పోలీస్ స్టేషన్‌కు తరలించడం జరిగింది. ఆయన మాట్లాడుతూ పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టులో జరుగుతున్న అవకతవకలను పనులు ఇంకా పూర్తి కాకపోయినా ఎన్నికల కోసం కెసిఆర్ ప్రాజెక్టును ప్రారంభించడానికి సన్నాహాలు చేస్తున్నారని కానీ ఆ ప్రాజెక్టులో అనేక అవకతవకలు, అవినీతి చోటు చేసుకుందని ఆ విషయాన్ని సాక్ష్యాధారాలతో సహా నిరూపించడానికి గురువారం ప్రాజెక్టు సందర్శనకు పిలుపునిచ్చిన వెంటనే ప్రభుత్వ యంత్రాంగం కాంగ్రెస్ పార్టీ నాయకులను ఎక్కడికక్కడ అరెస్టు చేయడం హేయమైన చర్యని కొల్లాపూర్ కాంగ్రెస్ నాయకులు టిపిసిసి సభ్యులు చింతలపల్లి జగదీశ్వర్‌రావు అన్నారు. కెసిఆర్ ప్రభుత్వ పోలీస్ వ్యవస్థనుఅడ్డుగా పెట్టుకుని ప్రభుత్వ అవినీతి గురించి ప్రశ్నిస్తున్న వారి గొంతు నొక్కుతున్నారని ప్రాజెక్టుల పేరుతో ప్రజాధనాన్ని దుర్వినియోగం చేస్తూ పనులు పూర్తి చేయకుండా ఓట్లకోసం ప్రజలను మభ్యపెడుతున్నారనివారన్నారు. ప్రాజెక్టులో భూములు కోల్పోయిన రైతులు ప్రాజెక్టు ప్రారంభం అయితే మాకు నష్టపరిహారం చెల్లించేది ఎవరనేది ఆవేదన చెందుతున్నారని అన్నారు. ప్రాజెక్టు నిర్మాణం పనులు పూర్తి అయితే మరి ఎందుకు కాంగ్రెస్ పార్టీ నాయకులను ప్రాజెక్టు సందర్శనకు వెళ్తే అనుమతించకుండా అడ్డుకుని అరెస్టు చేస్తున్నారని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. అసంపూర్తి ప్రాజెక్టును ప్రారంభోత్సవాలు చేయడం కెసిఆర్‌కు తగదని ఎన్ని జిమ్మిక్కులు చేసిన వచ్చే ఎన్నికల్లో టిఆర్ఎస్ ప్రభుత్వాన్ని బొందపెట్టడం ఖాయమని అన్నారు. కార్యక్రమంలో ఆయామండలపార్టీ అధ్యక్షులు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

అవినీతిని ప్రశ్నిస్తే అక్రమ అరెస్టులా..?: ప్రాజెక్టులో జరుగుతున్న అవినీతిని ప్రశ్నిస్తున్న కాంగ్రెస్ పార్టీ నాయకులను అక్రమంగా అరెస్టు చేయడం ప్రభుత్వం చేతగాని తనమని ఇది ముమ్మాటికి అవినీతి అక్రమాలతో కూడుకున్న ప్రాజెక్టు అన్న విషయం ప్రజలు గుర్తించాలని వచ్చే ఎన్నికల్లో బిఆర్ఎస్ ప్రభుత్వాన్ని సాగనంపాలని టిపిసిసి ఆర్గనైజింగ్ సెక్రెటరీ రంగినేని జగదీశ్వరుడు అన్నారు. అక్రమ అరెస్టుకు నిరసనగా కొల్లాపూర్ మండల, కొల్లాపూర్ టౌన్ అధ్యక్షులు పరశురామ్‌నాయుడు, కాంతారావు గార్ల ఆధ్వర్యంలో కొలాపూర్ పట్టణ కేంద్రంలో రోడ్డుపై బైఠాయించి శాంతియుతంగా నిరసన తెలుపుతున్న కాంగ్రెస్ పార్టీ నాయకులను అక్రమంగా అరెస్టు చేసి కొల్లాపూర్ పోలీస్ స్టేషన్‌కు తరలించడం, అనంతరం పోలీస్ స్టేషన్ ముందు కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రాజెక్టు నిర్మాణ పనులు జరుగుతున్న ఫొటోల ప్లక్కార్డ్‌లను పట్టుకుని కాంగ్రెస్ పార్టీ నాయకులు నిరసన తెలిపారు. కార్యక్రమంలో నియోజకవర్గ ఎ బ్లాక్ అధ్యక్షులు రాముయాదవ్, మాజీ ఎంపిపి గాదెల సుధారాణి రత్నా ప్రభాకర్‌రెడ్డి, మైనార్టీ ప్రధాన కార్యదర్శి ఖాదర్ పాషా, కొల్లాపూర్ నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు ఉదయ్ యాదవ్, మైనార్టీ అధ్యక్షులు బాలపీరు, కాంగ్రెస్ పార్టీ అనుబంధ సంఘ నాయకులు, రాష్ట్ర, జిల్లా, తాలూకా, మండల వర్కింగ్ ప్రెసిడెంట్‌లు కిరణ్, ఖాదర్ యాదవ్, రామకృష్ణగౌడ్, మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు గులాం రసూల్, మౌలాలి, కురుమయ్య, మైనార్టీ నాయకులు యూనుస్, కాంగ్రెస్ పార్టీ అనుబంధ సంఘ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

అచ్చంపేట ప్రాంత అభివృద్ధే ధ్యేయం

-ప్రభుత్వ విప్, అచ్చంపేట ఎమ్మెల్యే గువ్వల బాలరాజు

సమావేశంలో మాట్లాడుతున్న ప్రభుత్వ విప్, అచ్చంపేట ఎమ్మెల్యే గువ్వల బాలరాజు

అచ్చంపేట, సెప్టెంబర్ 14 ప్రభాతవార్త: అచ్చంపేట వెనుకబడిన ప్రాంతాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేయడమే ఏకైక లక్ష్యమని ప్రభుత్వ విప్, అచ్చంపేట ఎమ్మెల్యే గువ్వల బాలరాజు పేర్కొన్నారు. గురువారం అచ్చంపేట పట్టణంలోని ఓ ఫంక్షన్‌హాల్‌లో నిర్వహించిన నియోజకవర్గ స్థాయి అభివృద్ధి కార్యక్రమాలపై మండల స్థాయి అధికారులు, పార్టీ నాయకులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అచ్చంపేటలో రూ.4.5కోట్లతో ఇంటిగ్రేటేడ్ మార్కెట్ యార్డ్ నిర్మాణం చేపడుతున్నామని, మార్కెట్ యార్డ్ ప్రజలకు అవసరమయ్యే విధంగా నిర్మించి మార్కెట్ యార్డ్ చుట్టు రోడ్లను ఏర్పాటు చేయడంతో పాటు స్మృతి వనాన్ని ఏర్పాటు చేస్తున్నామన్నారు. తెలంగాణలో 5 100 పడకల ఆసుపత్రులు మంజూరైతే అందులో ఒకటి అచ్చంపేట నియోజకవర్గ కేంద్రానికి తీసుకొచ్చామని ఆయన గుర్తు చేశారు. ఉమా మహేశ్వర ప్రాజెక్టు టెండర్లు పూర్తయ్యాయని, త్వరలోనే సీఎం కేసీఆర్‌తో ప్రాజెక్టు నిర్మాణ పనులు ప్రారంభిస్తామన్నారు. అచ్చంపేట ప్రాంతాన్ని అభివృద్ధి చేస్తుంటే ఇక్కడి ప్రతిపక్ష నాయకులు ఓర్వలేక ఆరోపణలు చేయడం సమంజసం కాదని సూచించారు. ఈ నెల 16న పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకం వెట్‌రన్‌ను సీఎం కేసీఆర్ ప్రారంభించిన అనంతరం నిర్వహించే బహిరంగ సభకు అచ్చంపేట నియోజకవర్గం నుంచి అన్ని మండలాల గ్రామ నాయకులు, ప్రజా ప్రతినిధులు, పార్టీ శ్రేణులు, కార్యకర్తలు అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ నర్సింహ్మగౌడ్, నాయకులు మనోహర్, అరుణ, శైలజ, విష్ణువర్ధన్‌రెడ్డి, ఎంపీపీలు, జెడ్పీటీసీలు, చైర్మన్‌లు పార్టీ అధ్యక్షులు, ఎంపీటీసీలు, ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.

అమాబ్రాద్ ఆశ్రమ పాఠశాలలో ఫుడ్ పాయిజన్

- 40 మంది విద్యార్థులకు అస్వస్థత
- విద్యార్థులను పరామర్శించిన డా.చిక్కుడు వంశీకృష్ణ

దవాఖానలో చికిత్స పొందుతున్న విద్యార్థులు, విద్యార్థులను పరీక్షిస్తున్న చిక్కుడు వంశీకృష్ణ

అచ్చంపేట, సెప్టెంబర్ 14, ప్రభాతవార్త: ఆశ్రమ పాఠశాల విద్యార్థులకు ఫుడ్ పాయిజన్ కావడంతో తీవ్ర అస్వస్థకు గురైన సంఘటన నాగర్‌కర్నూల్ జిల్లా అమ్రాబాద్ మండలంలోని మన్ననూరు గిరిజన సంక్షేమ బాలికల వసతి గృహంలో చోటుచేసుకున్నది. వివరాల్లోకి వెళ్తే..అమ్రాబాద్ బాలికల వసతి గృహంలో విద్యార్థులు విద్యార్థులు రోజులాగే గురువారం రాత్రి భోజనం చేసి పడుకున్నారు. ఇంతలోనే 40మందికి పైగా విద్యార్థులకు కడుపులో నొప్పి, వాంతులు, విరేచనాల కావడంతో తీవ్ర అస్వస్థతు గురయ్యారు. వెంటనే హుటాహుటిన విద్యార్థులను అచ్చంపేట ప్రభుత్వ దవాఖానకు తరలించారు. విద్యార్థులు అవస్థ పడుతుండగా గ్రామస్తులు విషయాన్ని ఆరా తీయడంతో ఫుడు పాయిజన్ అయిన విషయం వెలుగులోకి వచ్చింది. కలుషిత ఆహారం కారణంగానే అనారోగ్యం పాలైనట్లు విద్యార్థులు కూడా తెలిపారు. ప్రజాప్రతినిధులు వెంటనే విషయం తెలుసుకొని హాస్టల్ వద్దకు చేరుకొని విద్యార్థులకు దవాఖానకు తరలించే ప్రయత్నం చేశారు. విషయం తెలుసుకున్న ఎస్ఎఫ్ఐ విద్యార్థులు హాస్టల్ వద్దకు చేరుకొని ఆందోళన చేపట్టారు. నాణ్యతలేని కూరగాయాలు వాడడం వల్లే విద్యార్థులు అస్వస్థతకు గురయ్యారని, వంట ఏజెన్సీల నిర్వాహకులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఇదిలా ఉండగా విషయం తెలిసిన వెంటనే మాజీఎమ్మెల్యే చిక్కుడు డాక్టర్ వంశీకృష్ణ దవాఖానకు చేరుకొని విద్యార్థుల ఆరోగ్య పరిస్థితి పై ఆరా తీశారు. తానే స్వయంగా విద్యార్థులను పరీక్షించి చికిత్స అందించారు.

ప్రతి ఒక్కరూ డ్రైవింగ్ లైసెన్స్ పొంది ఉండాలి

బిజెపి జాతీయ ఉపాధ్యక్షురాలు డికె అరుణ

గద్వాల ప్రతినిధి, సెప్టెంబరు 14 ప్రభాతవార్త : ప్రతి ఒక్కరూ డ్రైవింగ్ లైసెన్స్ పొందాలనే ఉద్దేశంతో బిజెపి జాతీయ ఉపాధ్యక్షురాలు డికె అరుణ భరతసింహారెడ్డి ఉచిత డ్రైవింగ్ లైసెన్స్ కార్యక్రమం ఏర్పాటు చేశారు. అందులో భాగంగా గద్వాల పట్టణంలోని డికె బంగ్లాలో ధరూర్ మండలం బూరెడ్డిపల్లి గ్రామాల నుంచి వచ్చిన వారికి ఉచిత డ్రైవింగ్ లైసెన్స్ దరఖాస్తు చేసుకున్న వారికి బిజెపి జాతీయ ఉపాధ్యక్షురాలు డికె అరుణ చేతుల మీదుగా ఎల్ఎల్ఆర్ కాపీని అందజేశారు. కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు గడ్డం క్రిష్ణరెడ్డి, జిల్లా ఉపాధ్యక్షుడు జమ్మిచెడు ఆనంద్, మల్దకల్ మండల అధ్యక్షుడు పాల్వాయి రాముడు, బిజెపి సీనియర్ నాయకులు ధరూర్ కిష్టన్న, బూరెడ్డిపల్లి నరసింహచారి అరుణ్ తదితరులు ఉన్నారు.

శ్రీశ్రీశ్రీ పెద్ద చింతరేవుల ఆంజనేయస్వామిని దర్శించుకున్న ఎమ్మెల్యే దంపతులు

ధరూర్, సెప్టెంబరు 14 ప్రభాతవార్త: మండల పరిధిలోని శ్రీశ్రీశ్రీ చింతరేవుల ఆంజనేయులు స్వామివారిని శ్రావణమాసం అమావాస్య సందర్భంగా సాయంత్రం ఎమ్మెల్యే దంపతులు బండ్ల జ్యోతి కృష్ణమోహన్‌రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారి ఆశీస్సులు పొందడం జరిగింది. కార్యక్రమంలో జిల్లా రైతుబంధు సమితి అధ్యక్షుడు చెన్నయ్య, బిఆర్ఎస్ పార్టీ నాయకులు భగీరథ వంశీ, రామ్‌రెడ్డి, కృష్ణరెడ్డి నాయకులు పాల్గొన్నారు.

సూపరింటెండెంట్‌